

చందమామ

Rs. 12/-

ఈ చిత్రంలో ఉన్న సంగీత
వాయిద్యాన్ని గుర్తించగలరా?

పోలో నందు

nutrine

ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్

& చందమామ

బంపర్ బహుమతి

ఏసర్ కంప్యూటర్

ప్రథమ బహుమతి

కెమేరాలు

ద్వితీయ బహుమతి

కాల్క్యులేటర్లు

2001 మేలో ప్రారంభించబడిన న్యూట్రిన-చందమామ ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్ ఆరునెలల వరకు కొనసాగుతుంది. కింద ఇవ్వబడే ప్రశ్నలు ఆసక్తికరంగానూ, క్రీడల పరిజ్ఞానాన్ని పెంపొందించేవిగానూ ఉంటాయి. వాటికి సరైన సమాధానాలను ఎంపికచేసి, ఎంట్రీ ఫారాన్ని పూర్తిచేసి, న్యూట్రిన చాక్లెట్ ఎక్లయిర్స్ 5 రేపర్స్‌తో పాటు ఈ కూపన్‌ని కత్తిరించి ముగిమా తేదీలోగా న్యూట్రిన్ చందమామ కాంటెస్ట్, చందమామ ఇండియా లిమిటెడ్, **82 డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నై - 600 097**కు పంపండి.

ఇది ఒక అఖిల భారత పోటీ. ప్రతినెలా ఈ కూపన్ కోసం చూడండి. పోటీలో పాల్గొనండి. నెలనెలా 3 కొనికా కెమేరాలు, 10 కాల్క్యులేటర్లు, 50 న్యూట్రిన్ స్వీట్ హాంపర్స్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ఇవ్వబడతాయి. 5 నెలల పోటీ అనంతరం, 6వ నెలలో జరిగే బంపర్ డ్రాలో, విజేత సాధారణ బహుమతులతో పాటు ఒక పర్సనల్ కంప్యూటర్‌ను కూడా అందుకుంటారు. 6 నెలలు జరిగే అన్ని పోటీలలోనూ పాల్గొనేవారికి మాత్రమే బంపర్ డ్రాలో పాల్గొనే అర్హత ఉంటుంది. బంపర్ డ్రా ఫలితాలు డిసెంబర్ నెలలో పోస్టు ద్వారా తెలియజేయబడగలవు.

న్యూట్రిన్-చందమామ ఒలింపిక్ క్విజ్ కాంటెస్ట్-3

మీకు తెలుసా?

ఒలింపిక్ క్రీడలలో బంగారు పతకాన్ని సాధించిన ప్రథమ మహిళ గ్రేట్ బ్రిటన్‌కు చెందిన చార్లొటీ కూపర్. ఆమె 1900 ప్యారిస్ ఒలింపిక్స్‌లో టెన్నిస్ టైటిల్ సాధించింది.

క్రింది ప్రశ్నలను జాగ్రత్తగా చదివి సరైన సమాధానాన్ని నిర్ణీత ఖాళీ బాక్స్‌లో టిక్ [✓] మార్కుతో సూచించండి.

1. ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొన్న మొట్టమొదటి భారతీయ మహిళ ఎవరు?
   ☐ పి.టి. ఉష   ☐ అంజు జార్జ్   ☐ మేరీ లీలారావు
2. 1936 బెర్లిన ఒలింపిక్స్‌లో నాలుగు బంగారు పతకాలు గెలుచుకున్న తొలి అమెరికన్ ఎవరు?
   ☐ టామ్ డొలాన   ☐ మైఖేల్ జాన్సన   ☐ జెస్సె ఓవెన్స
3. ఒలింపిక్స్‌లో ఇంతవరకు పురుషుల హైజంప్‌లో రికార్డయిన అత్యధికమైన ఎత్తు ఎంత?
   ☐ 2.3 మీ.   ☐ 2.39 మీ.   ☐ 2.9 మీ.
4. 1988 సియోల్ ఒలింపిక్స్‌లో స్త్రీల 100 మీటర్స్‌లో బంగారు పతకాన్ని సాధించిన అమెరికన్ ఎవరు?
   ☐ ఫ్లోరెన్స్ గ్రిఫిత్ జాయ్‌నర్   ☐ జాకీ జాయ్‌నర్ కిర్సీ   ☐ ఎవ్లా ఇవాన
5. ఈ సంచికలోని న్యూట్రిన్ అడ్వర్టైజ్‌మెంట్‌లో వున్న మొత్తం 'A'లు ఎన్ని?
   ☐ 13   ☐ 16   ☐ 12

<u>పోటీ నిబంధనలు:</u> • న్యూట్రిన, చందమామ సంస్థల ఉద్యోగులు గాని, వారి బంధువులు గాని ఈ పోటీలో పాల్గొనకూడదు • న్యాయ నిర్ణేతలను ఎంపికచేసే హక్కు న్యూట్రిన సంస్థకు మాత్రమే ఉంటుంది • భారతీయ సంతతికి చెందిన 15 ఏళ్ళలోపు పిల్లలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు • పోటీని పొడిగించడం లేదా ముందుగానే ముగించే ప్రత్యేక హక్కు, ఒక్క న్యూట్రినకు మాత్రమే ఉంటుంది • వయస్సును ధ్రువపరచడానికి బర్త్‌సర్టిఫికేటును జతపరచాలి • అన్నీ సరైన సమాధానాలుగల ఎంట్రీల నుంచి లాటరీ పద్ధతి ద్వారా విజేతలను ఎంపికచేయడం జరుగుతుంది • విజేతలకు పోస్టు ద్వారా సమాచారం తెలియజేయబడుతుంది • బహుమతులకు బదులు నగదు ఇవ్వబడదు • బహుమతులకు ఇచ్చే గ్యారంటీ వాటి ఉత్పత్తిదారులకు సంబంధించినది మాత్రమే • ఒక పోటీదారు నెలకు ఒకే ఒక ఎంట్రీని మాత్రమే పంపాలి • అలాంటి ఒకటి రెండు పోటీలలో గానీ, మొత్తం ఆరు పోటీలలో గానీ పాల్గొనవచ్చు • ఎంట్రీ ఫారాలతో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ అంగీకరించబడవు. ఎంట్రీ ఫారంలో మీరు చేసే సంతకం, పోటీ నియమ నిబంధనలకు మీ అంగీకారంగా భావించబడుతుంది. • ముగింపు తేదీ తరవాత చేరే ఎంట్రీలు అంగీకరించబడవు • అన్నీ సరైన సమాధానాలు గల ఎంట్రీలు రానట్టయితే, ఎక్కువ సరైన సమాధానాలు గల ఎంట్రీల నుంచి డ్రా చేయడం జరుగుతుంది • న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం.

ముగింపు తేదీ : 31 ఆగస్ట్ 2004

పేరు : ....

వయస్సు : .... తరగతి : .... పుట్టిన తేదీ : ....

ఇంటి చిరునామా & పిన్‌కోడ్: ....

....

సంతకం : ....

India's largest selling sweets and toffees.

nutrine

చందమామ

ఈ నెల విశేషాలు

సంపుటి 111 ఆగస్ట్ 2004 సంచిక:2



భల్లూక మాంత్రికుడు-10

13



అందం-చందం (బే.క)

19



విష్ణు కథ-8

57



రంగు రంగుల మనుషులు

63

ఈ సంచికలో...

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్ మెయిల్ ద్వారా అన్ని దేశాలకు పన్నెండు సంచికలు రూ: **900**

ఇండియాలో బుక్‌పోస్ట్ ద్వారా రూ. **144.00**

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ

'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

గిరిజన భాషలో చందమామ

చందమామ త్వరలో సంథాలి గిరిజన భాషలో వెలువడనున్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. ఇప్పటికే మన పత్రిక పన్నెండు భాషలలో వెలువడుతూన్న విషయం పాఠకులకు తెలిసినదే.

గత మే మాసంలో శతజయంతి ఉత్సవాలు జరిగిన, గురు గోమ్కే పండిట రఘునాథ్ ముర్ము అభివృద్ధిచేసిన 'ఓల్చికి' లిపిలో 'చందొమామొ'ను తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సెప్టెంబర్‌లో తొలిసంచిక వెలువడనున్నది. ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, అస్సాం ఈ ఐదు రాష్ట్రాలలో విస్తరించి దాదాపు కోటి మంది సంథాలి ప్రజలు నివసిస్తున్నారు. 'చందొమామొ' ఏకైక పిల్లల పత్రిక కావడం విశేషం!

యాభైయేడేళ్ళ క్రితం చందమామ తెలుగు, తమిళ భాషలలో ప్రారంభించబడింది. ఇతర భాషలలో కూడా కావాలన్న పాఠకుల కోరిక మేరకు, క్రమంగా వివిధ భాషలలో ప్రచురణ ప్రారంభమయింది. చందమామ వ్యవస్థాపకులైన శ్రీ బి. నాగిరెడ్డిగారు, శ్రీ చక్రపాణిగారు దార్శనికులు. భారతీయ సాంస్కృతిక సంపదను పసిహృదయాల చేరువకు తీసుకు వెళ్ళాలన్న వారి ఉదాత్త ఆశయం కారణంగానే - విభిన్న భాషలు మాట్లాడే భారతదేశ ప్రజలను ఒకటిగా కలిపే సాహితీసేతువుగా చందమామ రూపొందుతున్నది. ప్రస్తుతం చందమామను ఒక గిరిజన భాషలో కూడా తీసుకువస్తూ, ఆ మహనీయుల మధుర స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం!

యువహృదయాలలో పఠనాసక్తిని పెంపొందించాలంటే, వారికి మాతృభాషలో విజ్ఞాన వినోదాత్మకమైన కథలను, విశేషాలను అందజేయాలన్న ఏకైక లక్ష్యమే-చందమామ ఇన్ని భాషలలో వెలువడడానికి కారణం!

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



పాఠకులకు కథల పోటీ (మార్చ్)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



ఇప్పుడు ఆశ్చర్యపోవడం రెండవ యువకుడి వంతయింది. తానున్న ఇంట్లో తనకు తెలియకుండా, ఈ యువకుడు ఉండడమా? అసంభవం! అనుకుంటూ, "మనం ఉన్న ఇంట్లో నీకు అమ్మా, నాన్నా ఉండాలే," అన్నాడు కొత్త విషయం ఆరాతీస్తున్నట్టు.

"ఈ భూమ్మీద అమ్మానాన్నలు లేనిదెవరికి?" అని ఎదురు ప్రశ్న వేశాడు మొదటి యువకుడు వెటకారంగా.

"కోపగించుకోకు. ఏదో ఒక ఊరివాళ్ళం, ఒక వీధి వాళ్ళం. పైపెచ్చు ఒకే ఇంటివాళ్ళం. అందుకే అడిగాను అమ్మా, నీకో మామయ్య, ఆయనకో కూతురూ ఉండాలే!" అన్నాడు రెండవ యువకుడు.

"అవును. సరిగ్గా చెప్పావు. రంగయ్య అనే మామ, ఆయనకో కూతురు పద్మ ఉన్నారు. ఆ అమ్మాయిని నేను పెళ్ళాడాను," అన్నాడు మొదటి యువకుడు.

"ఆహా, ఏమి విచిత్రం! నా మామ గారి పేరూ రంగయ్యే. ఆయన కూతురు ...." అంటూ రెండవ యువకుడు మాట పూర్తిచేసే లోపల, మొదటి యువకుడు, "ఏంటి వేళాకోళంగా ఉందా? నేనేదంటే అదే అంటున్నావు. ఆఖరికి నా...." అంటూ రెండవవాడి చొక్కా పట్టుకోబోయాడు కోపంగా. రెండవ యువకుడు కూడా చెయ్యి పైకెత్తాడు.

అంతలో తోటి ప్రయాణీకులు అడ్డుపడి, "దేవుడి గుడికి వెళుతూ గొడవపడకండి. విచిత్రంగా సాగిన మీ చతుర సంభాషణ మా ప్రయాణ బడలికను తగ్గించింది," అంటూ యువకుల మధ్య గొడవ ఆపారు. ఆ తరవాత అందరూ రెండవ యువకుడి వాక్చాతుర్యాన్ని తలుచుకుని నవ్వుకుంటూ ప్రయాణం కొనసాగించారు.

కుమారి వై కాటి సుభాషిణి డా/ఆఫ్. శ్రీనివాసులు (టీచర్)
జిల్లా పరిషిత హైస్కూల్, తలుపూరు, (మం) కలిచేడు
నెల్లూరు జిల్లా (ఆం. ప్ర) 524 409.



అత్తా-కోడలు

మధ్యతరగతి తల్లిదండ్రుల ఇంట, సుందరి గారాబంగా పెరిగింది. పుట్టింట మాడగా ఏ పనీ చేసి ఎరుగదు. పెళ్ళయ్యాక అత్తగారు ఆమెచేత ఇంటెడు చాకిరీ చేయించేది. ఎంత పని చేసినా ఏదో వంకపెట్టి సాధించేది.

పుట్టింటికి వెళ్ళినప్పుడు సుందరి తన బాధలు చెప్పుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నది. తల్లి ఆమెతో, "పుట్టింట్లో ఏ పనీ నేర్పక పోవడం, మా తప్పే. నీ అత్తగారు ఆ తప్పును సరిదిద్దుతున్నది. ఏ పనీ లేకుండా ఉత్తినే ఇంట్లో కూర్చోవడం, నీకూ మంచిది కాదు. నీవూనీ అత్తగారినే తల్లిగా భావించి సేవించుకో," అంటూ నీతులు చెప్పింది.

అయితే, సుందరి తండ్రి మాత్రం, "పనులు నేర్పడం వరకూ బాగానే ఉంది. కానీ సాధించడం నాకు నచ్చలేదు. నా మిత్రుడికి చెప్పి, నీ భర్తకు పట్నంలో ఉద్యోగం వేయిస్తాను. నీ కష్టాలు తొలగిపోతాయి," అని ఆమెను ఓదార్చాడు.

సుందరి కష్టాలు తండ్రి చెప్పినట్లే తొందరగానే తీరిపోయాయి. ఆమె భర్త వెంకట్రామయ్యకు పట్నంలో ఉద్యోగం రాగానే, పల్లెటూర్నించి మకాం మార్చి, పట్నంలో భార్యతో వేరు కాపురం పెట్టాడు. పట్నం రాగానే సుందరి ఇంటి పనులన్నీ చేయడానికి, రంగమ్మ అనే పనిమనిషిని కుదుర్చుకున్నది.

ఈ రంగమ్మ తీరు సుందరికి ఆశ్చర్యంగా ఉండేది. పక్కింట్లో శారద అనే ఇల్లాలికి రంగమ్మ ఎంతో భక్తిశ్రద్ధలతో పనిచేస్తుంది. శారదకు ముగ్గురు పిల్లలు. ఆడపిల్లలిద్దరూ, ఇల్లు పీకి పందిరేసేటంత అల్లరి చేస్తారు. సుందరికి ఇంకా పిల్లలు లేరు. అయినా, రంగమ్మ సుందరి ఇంట్లో పనెక్కువని విసుక్కుంటూ ఉంటుంది.

ఇలాంటి పరిస్థితుల్లో, వాళ్ళ కాపురం చూడ్డానికి అత్తగారు వస్తున్నట్టు, సుందరికి కబురు వచ్చింది. రావడమే కాదు; వచ్చి కొద్ది నెలలు ఉండాలని కూడా ఆవిడ అనుకుంటున్నది! ఈ కబురు తెలియగానే సుందరి గుండెల్లో రాయి పడింది. అత్తగారు తనను సాధిస్తుందనీ, తన చేత చాకిరీ చేయించుకుంటుందనీ,

"వసుంధర"

స్తుందరి పెద్దగా బెంగపడలేదు. ఎందుకంటే, ఆ చాకిరీకీ, సాధింపులకూ ఆమె అలవాటు పడింది. అత్తగారు వచ్చి ఎన్నాళ్ళున్నా, ఏదో ఒక రోజున ఆవిడ తిరిగి పల్లెటూరు వెళ్ళిపోతుందని ఆమెకు తెలుసు. అసలు సమస్య అంతా పనిమనిషీ రంగమ్మతోనే!

అత్తగారికి అను నిత్యం ఎవర్నో ఒకర్ని సాధించడం అలవాటు. కానీ రంగమ్మ మాటపడదు. అసలు ఇప్పటికే పని ఎక్కువని విసుక్కుంటున్నది. అత్తగారు వచ్చాక మరింత పని ఎక్కువైందని ఇంకా విసుక్కుంటున్నది. ఆపైన మాటలంటే పనే మానేస్తానంటున్నది. ఒకసారి రంగమ్మ పని మానేస్తే, మరి తనకు పనిమనుషులు దొరకరు. అత్తగారు వెళ్ళిపోయినా, ఆ తర్వాత తనపని తనే చేసుకోవలసివస్తుంది.

సుందరి ఇదంతా భర్తకు చెప్పుకుని, "అత్తయ్య నేను చెబితే వినదు. నువ్వే ఎలాగో మీ అమ్మకు నచ్చజెప్పి, ఆవిడ రంగమ్మతో గొడవపడకుండా చూడు!" అన్నది.

వెంకట్రమణ సరేనని తల్లి వచ్చాక, ఆమెతో, "అమ్మా! నీకు అన్నిసేవలూ బాగా చేస్తుందని, రంగమ్మ అనే పనిమనిషిని పెట్టాం. కానీ నువ్వొక విషయం గుర్తుంచుకోవాలి. పట్నం వాళ్ళు పల్లెల్లో వాళ్ళలాకాదు. వీళ్ళు ఎక్కువ డబ్బు తీసుకుని తక్కువ పనిచేస్తారు. చిన్న మాటన్నా పడరు. నువ్వు రంగమ్మతో మంచిగా మాటే, నువ్విక్కడ ఉన్నన్నాళ్ళూ నీకు ఏలోటూ లేకుండా సేవలు చేస్తుంది. ఆమె పని మానకుండా చూసే బాధ్యత నీది. ఎందుకంటే, నీకు తెలిసినట్లు, నీ కోడలికి పనివాళ్ళతో మసిలడం రాదు," అని ఎంతో హెచ్చరికగా చెప్పాడు.



వెంకట్రమణ తల్లి తెలివైనది. అసలు విషయం ఆవిడకు అర్థమైంది. తన కారణంగా పనిమనిషీ మానేస్తే, అది కోడలికే ఇబ్బంది అనీ, తను చెప్పకుండా ఆ విషయం తెలివిగా కోడలు వెంకట్రమణ చేత చెప్పించిందనీ – ఆవిడ గ్రహించింది.

తను కోడలిని సాధించాలంటే, ముందు పనిమనిషి పనిమానుకుని వెళ్ళిపోయేలా చేయాలనుకుంది, వెంకట్రమణ తల్లి. అందుకని, ఆవిడ రంగమ్మకు పని మీద పని చెబుతూ ఉక్కిరిబిక్కిరి చేయసాగింది. రంగమ్మ ఎంత బాగా పనిచేసినా తప్పుపట్టి తిట్టసాగింది.

రంగమ్మ రెండు రోజులు చూసి, ఇక భరించలేక వెంకట్రమణ తల్లితో, "నువ్విలా మాట్లాడితే నేను పని మానుకుపోతాను. నీ కోడలు అసలే సుకుమారి, నీకిక సేవలు చేసేవారే ఉండరు," అన్నది.



“నా కోడలి స్పు కుపూ రితనం నీ దగ్గే కానీ, నా దగ్గర సాగదు .న్న వ్విలా పనివూ నేయు గానే అలా దాని చేత వళ్ళొంచి పనిచేయి స్తాను . తెలిసిందా?” అన్నది స్పు ందరి అత్తగారు కోపింగా.

ఆ తర్వాత రంగవు మ్మ, స్పు ందరి అత్తగారు ఏవు న్నానోరెత్తలేదు. ఆవిడ ఏపని చెప్పినా, ఎంతపని చెప్పినా నవ్వు వ్ము ఖంతో చేస్తూ ండేది. పైగా, “వీ అత్త వచ్చాక, వీ ఇంట్లో పని తగ్గి పోయ్యి ందవ్వూ మ్మ! ఈవిడ వు రింత కాలంఇక్కడువుండేలా చూ డు ,” అనడం ప్రారంభించింది స్పు ందరితో.

రంగవు మ్మ వూ టలు స్పు ందరికి చిత్రంగా తోచినా, ప్రస్తు తానికి పిబ్బం గడిచిందికదా అని మనసులో సంతోషించింది. ఆమె భర్తతో, “వీ అవు మ్మ తనబు ద్ధి పొనిచ్చుకుందికాదు . ఆవిడ ఎంత కాలవు న్నా బాధలేదు . రంగవు మ్మ పై ర్వంకంటే బాగా అన్ని పను లూ చేస్తున్నది,” అని చెప్పింది.

వెంకట్రమణక్కూడా, తల్లిబుద్ధి అర్థమైనా, రంగవు మ్మ విచిత్ర ప్రవర్తనకు కారణం అతడికీ అంతు బట్టలేదు .

అలా రెండు మాసాలు గడిచాయి. సుందరి అత్తగారు ఇంకా తన పల్లెటూరికి తిరిగి వెళ్ళే ఉద్దేశ్యంలో లేదు . అందు కు స్పు ందరీ పెద్దగా బాధపడడంలేదు . అత్త తిట్టినా రంగవు మ్మపై ర్వంకంటే ఎక్కువ పను లు చేసిపెడు తు న్నది వు రి!

ఇలావుండగా, ఒకనాడు పక్కింటి శారద, అవు మ్మవారి గు డికి స్పు ందరి అత్తగారిని పిలిగట్టుకు పిలిచి వెంటబెట్టుకు వెళ్ళింది. గు డిలో

అమ్మవారిని దర్శించు కున్నాక, ఇద్దరూ గుడి ముందున్న చెట్టుకింద కూర్చున్నారు.

ఆ సమయంలో శారద కాస్త ధైర్యం తెచ్చు కుని, సుందరి అత్తగారిని, "ఏమను కోకండి! ఏదో మాడబట్టలేక అడుగుతున్నాను. మీ గ్రామానికి తిరుగు ప్రయాణం ఎప్పుడను కుంటున్నారు?" అని అడిగింది.

ఆ ప్రశ్న విని మొదట ఆశ్చర్యపోయిన సుందరి అత్తగారు, మరుక్షణంలోనే కోపంగా, "నా తిరుగు ప్రయాణం గురించి తెలుసు కోవలసిన అవసరం నీకెందుకు?" అని ప్రశ్నించింది.

అప్పుడు శారద ఎంతో వినయంగా, "క్షమించండి, అత్తయ్యగారూ! నేనూ, మీ కోడలు సుందరి వయసు వాళ్ళమే. మగ్గురు చిన్న పిల్లలతో వేగలేక పోతున్న నాకు, మీ ఇంట్లోలాగే రంగమ్మ పనిమనిషి. ఆ రంగమ్మది వింతమనస్తత్వం. ఎవరైనా, ఇల్లాలిని తిట్టడం, కసురుకోవడం ఆమెకు ఆనందం. అది గ్రహించిన మా ఆయన, రంగమ్మ పని మానేస్తే, పట్నంలో మరొక పనిమనిషి దొరకడం కష్టం గనక, నన్ను అప్పుడప్పుడూ ఉత్తినే కసురుకోవడం, తిట్టడం చేస్తుంటారు. అది రంగమ్మకు ఎంతో ఆనందం కలిగిస్తుంది. ఆ ఆనందంలో ఇంటి పనంతా చకచకా చేసుకుపోతుంది. ఐతే, మీరు కొత్తగా ఇంటికివచ్చి, కోడలు సుందరి పిట్ల కనబరుస్తున్న కర్కశత్వం, ఈసడిస్తున్నట్టు మాట్లాడే తీరూ, రంగమ్మకు మరింతసంతోషం కలిగిస్తున్నట్టున్నది. ఆ కారణంగా, మా ఇంట్లో పనికి విసుక్కుంటూ, మీ ఇంట్లో పనిపాటలు త్వర త్వరగా చేసుకుపోతున్నది. అంటే, తిట్టడంలో, విసుక్కోవడంలో, మా ఆయన ఎంత ప్రయత్నించినప్పటికీ మీతో పోటీపడలేక పోతున్నాడన్న మాట! ఈ నిజం చెబుతున్నందుకు, నన్ను మరొకసారి క్షమించాలి, అత్తయ్య గారూ!" అన్నది.

ఇది విన్న సుందరిఅత్తగారు నిర్ఘాంత పోయింది. తన ప్రవర్తన గురించి ఇతరులు పొరబడుతున్న దానికి సిగ్గుపడి, ఆ నాటి నుంచీ కోడలి విషయంలో తన ప్రవర్తన మార్చుకుంది. అత్తగారిలో మార్పురాగానే సుందరి కూడా తన బద్ధకాన్ని విడిచిపెట్టింది. ఆమెకు బద్ధకం పోగానే, రంగమ్మ కూడా పని మానేస్తానని బెదిరిస్తు, తనకే పనిపోతుందని భయపడి, బుద్ధిగా ఆ ఇంటి పనులు చేయ సాగింది.



మన ప్రధానమంత్రి



గత మే నెల 22వ తేదీ డా. మన్మోహన సింగ్ వు నదేశ పిధ్నాలగవ ప్రిధానవు ంత్రి అయ్యా్యర్రు.

శ్రీ పీ.వి. నరసింహారావుదేశ ప్రిధానిగా ఉన్న ప్పిడు 1991 జూన వుంచి 1996వే వరకు డా. వు న్మోహిన సింగ్ వు నదేశ ఆర్థిక వు ంత్రిగా ఉన్నార్రు. అంతకు వ్రు ంద్రు అయ్యు న రిజర్వ్ బ్యాంక్ ఆఖ ఇండియ్యా గవర్నర్‌గాన్రూ, ప్లానింగ్ కవిు షిన వైస్ ఛేర్మన్‌గాన్రూ పిదవీ బాధ్యతలు సివు ర్థ వంతంగా నిర్వహించార్రు.

డా. వు న్మోహిన సింగ్, 1932 వసిం. సేప్టెంబర్ 26వ తేదీ, ప్రిస్తుతం పాకిస్తానలో ఉన్న, నాటి పిశ్చివు పింజాబలోని గావా గ్రావు ంలో జన్మించార్రు. 1941లో ఆయ్యు న కుటు ంబం అవు తసిర్‌కు తరలి వచ్చి, ఎండ్రు పిళ్ళ వ్యాపారం చేస్తూ అతి సావ్రూ న్యంగా గడుపిసాగింది. వు న్మో హిన సింగ్ కాలేజీలో చదివే ప్పిడు ఫెజు కట్టలేక ఒక సింవ త్సరం వ థా అల్రు ండని చెబ్రు తార్రు. ప్రితి తరగతిలోన్రూ వు న్మోహిన ప్రిథవ్రు డిగా వచ్చేవార్రు. దానిని చ్రూ సీన ఆయ్యు న తంద్రి గ్రు ర్రు వ్రు ఖ సింగ్ కోహ్లి, "న్రు వ్యూ ఏదో ఒకరోజు ఈ దేశానికే ప్రిధానివి కాగలవ్రూ నాయ్యు నా," అంట్రూ వ్రు రిసిపోయ్యా డట. హోషి యా ర్రూ ప్రర్ పింజాబ విశ్వవిద్యాలయ్యు ం న్రు ంచి ఆర్థికశాస్త్రంలో పట్టభద్రుడైన మన్మోహన, విశ్వ విద్యాలయ్యు ం న్రు ంచి పిుచ్చుకున్న లోన స్కాలర్ షిఖ తిరిగి చెల్లించడానికి అక్కడే కొన్నాళ్ళు లెక్చరర్‌గా పినిచేశార్రు.

ఆ తరవాత వు న్మోహిన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాల య్యు ంలో చేరి ఎం.ఏ. చదివార్రు. ఉత్తవు శ్రేణిలో ఉత్తీర్ణ్రు డ్రు కావడంతో అయ్యు నకు చాలా బహిు వు తు లు లభించార్రు. ఆ తరవాత ఆక్స్‌ఫర్డ్ య్యూ ని వర్సిటీలో చేరి పీ.హేచ.డి పుచ్చుకున్నార్రు. అక్క డాయ్యు న చాలా కష్టిపిడి చదివే, స్నేవ్యు స్వభావం గల వి ద్యార్థిగా పేర్రు తెచ్చుకున్నార్రు.

కావాలను కుని మూటే అయ్యు నకు ఆక్స్‌ఫర్డ్, లేదా కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ్యా ల్లోనే వు ంచి ఉద్యోగం లభించి ఉండేది. అల్రు నా ఆయ్యు న స్వదేశానికి తిరిగి రావడానికే ఇష్టిపిడ్డార్రు. చండీ ఘడ్‌లోని పింజాబ విశ్వవిద్యాలయ్యు ంలో ప్రొఫేసిర్ ఆఖ ఎకనవిు క్స్‌గా పిదవీ బాధ్యతలు చేపిట్టార్రు. అ తర వాత ఢిల్లీలోని జవహర్‌లాల నెహ్రూ విశ్వవిద్యాలయ్యు ం లోన్రూ, ఢిల్లీ స్కూ్కల ఆఖ ఎకన విు క్స్‌లోన్రూ ఆనరరీ ప్రొఫేసిర్‌గా పినిచేశార్రు. 1972వ సిం.లో ఆర్థిక వు ంత్రిత్వ శాఖలో ప్రిధాన ఆర్థిక సిలహాదార్రు పిదవీ బాధ్య తలు చేపిట్టి ప్రిభు త్వోద్యోగంలో చేరార్రు.

వు నదేశంలో ఆర్థిక సింస్కరణలు తీస్రు కురావడానికి ఆర్థిక వు ంత్రిగా, వు న్మో హిన సింగ్ కీలకపాత్ర వహించార్రు. 1991 వసం. జూలైలో మొట్టమొదటి బడ్జెట్ ఉపన్యా సింలో ఆయ్యు న, "భారతదేశం ప్రిధాన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించడం, త్వరలో నిజవు ప్రు ంది!" అని ఉద్ఘాటించార్రు. దేశాన్ని సివు న్నత శిఖరా లకు నడిపించగలరన్న ఆశాభావంతో దేశప్రిజలం దర్రూ న్రూ తన ప్రిధాని డా. వు న్మోహి న సింగ్ కేసీ చ్రూ స్తున్నార్రు.

ల క్షలాది చందవ్రూ వు పాఠకుల తరఫున న్రూ తన ప్రిధానికి శ్రు భాకాంక్షలు తెలియ్యు జేస్తున్నాం.




భల్లూక మాంత్రికుడు

10

[తలారి భల్లూకుడు, రాజు దుర్ముఖుడి తల నరక్కుండా, ఉగ్రదండుడు కాపాడి, అతణ్ణి మాంత్రికుడి దగ్గిరకు తీసుకువచ్చే బాధ్యత తన మీద పెట్టుకున్నాడు. ఆటవికుడు, తలారి భల్లూకుడి వెంట చంద్రశిలానగరం రావటానికి ఒప్పుకున్నాడు. ముందు పోతున్న తలారి భల్లూకుణ్ణి, ఏనుగుల మీద వచ్చిన నలుగురు అడ్డగించి, బాణాలు కొట్టసాగారు. తరవాత-]

తలారి భల్లూకుడు తన మీదికి వచ్చిపడుతున్న బాణాలను గండ్రగొడ్డలితో అడ్డి, ఎగిరి దూరంగా పోయి పడేలా కొడుతూ, మెండి తొండమెత్తిన ఏనుగును తనకు సమీపానికి వచ్చిన సైనికుల ఏనుగు పైకి తోలాడు. రెండు ఏనుగులూ ఒకదానినొకటి ఎదుర్కొని, పెద్దగా ఘీంకరిస్తూ, తొండాలతో కొట్టుకుంటూ, దంతాలతో కుమ్ముకోబోయే సమయంలో "జై దిరిసేనవన భైరవా!" అంటూ గండ్ర గొడ్డలిని, సైనికుడి ఏనుగు దంతాల పైకి విసిరాడు. గొడ్డలి దెబ్బకు ఏనుగు దంతం ఒకటి అరటి దూటలా ఫెళ్ళుమంటూ తెగి, అంత దూరాన పోయి పడింది. ఈ గొడవలో ఆటవికుడు ఏనుగు మీది నుంచి కింద పడిపోయాడు.

దంతం విరిగిన ఏనుగు, భల్లూకుడి ఏనుగు ధాటికి తట్టుకోలేక వెనుదిరిగి పారిపోబోయేంతలో, రెండవ ఏనుగుపైన వున్న సైనికులు ప్రాణ భీతితో పెద్దగా అరిచి, "ఒరే, మనం ఏనుగు మీద మున్నవాళ్ళు, ఎలుగు



బంటి వేషం వేసిన హాస్యగాడో, వీధి భాగవతు డో అను కున్నాం. ఇదేదో యు ద్ధవిద్యలు నేర్చిన నిజమైన ఎలుగుబంటులాగే వుంది,'' అంటూ తమ ఏనుగును అదిలించి, వెనక్కు తిప్పారు.

తలారి భల్లూకుడు దివ్వెరపొల్లు కింద పిడిమన్న ఆటవికుడి కేసీ ఒకసారి చూసీ, తన వాహినాన్ని ముందుకు పరిగెత్తించి, పారిపోజూస్తున్న రెండు ఏనుగులనూ అడ్డగించి, ''ఒరే, నేను నిజమైన ఎలుగు బంటు నేకాదు ; తలలు నరకటమే వ త్తిగా గల తలారి భల్లూకుణ్ణి! కొంచెం సేపైనా మీ ప్రాణాలు నిలవాలంటే, పారిపోయే ప్రయ త్నం మా ని, నే నడిగేదానికి జవాబు లివ్వండి,'' అన్నాడు.

సైనికులు తలారి భల్లూకుడి రూపింతో పాటు, వాడి భీకరమైన కంఠస్వరం కూడా విని, నిలువెల్లా వణికిపోసాగారు.

భల్లూకుడు తన మొండితొండపుటేను గును, సైనికుల ఏనుగుల చుట్టూ రెండు సార్లు గిర్రున తిప్పి, గండ్రగొడ్డలితో ఒక ఏను గు తలను తాకి, సైనికులతో, ''ఒరే, ఇప్పుడు చెప్పండి. మీరెవరు? దుర్ముఖ మ హారాజుకూ, జైఅంటూ అరిచారు. ఆ రాజు తల నాకు తాకట్టులో ఉన్నది. ఒకవేళ వీ రనే దు ర్ముఖరాజు రాజ్యం పాలించేవాడు కాక, ఏదైనా పొలంపనులు చేసుకు బతికే అదేూబర గలవాడా?'' అని అడిగాడు.

ఆ ప్రశ్నకు సైనికుల్లో ఒకడు తల వంచి తలారి భల్లూకుడికి దణ్ణం పెట్టి, ''భల్లూక మ హారాజా! మే ం జేజేలు కొట్టిన రాజుగారు ఉదయ గిరిని పాలించే దు ర్ముఖు లవారు,'' అన్నాడు.

ఆ జవాబు కు తలారి భల్లూకుడు ఆశ్చర్య పోతూ, ''వీ రనే అంత గొప్ప రాజును శత్రు మూ న్ుంచి కాపాడేందు కు నలు గు రంటే నలు గు రు సైనికులు ఇంత మ హారణ్యం ప్రవేశించారా?'' అన్నాడు.

సైనికులు నలు గు రూ వె లవెలపోతూ ఒకరి ము ఖాలొకర్ చూ సు కోసాగారు. తలారి భల్లూకుడు, ''ఒరే, నిజం చెప్పక పోయా రో ము ందు ఈ ఏను గు కుంభస్థలం, నా గండ్ర గొడ్డలి దెబ్బకు రెండుగా చీలి పోతు ంది. తరవాత మీ నలు గు రి తలలకూ అదే ఖర్మ పట్టిస్తాను,'' అన్నాడు.

ఆ వెంటనే సైనికుల్లో ఒకడు, ''భల్లూక మ హారాజా! దు ర్ముఖరాజుగారి కోటను, సూ ర్యభూ పతి అనే సామ ంత రాజు ఆక్ర మించాడు. అప్పుడు జరిగిన యు ద్ధంలో


బతికి బయు టపిడిన వే వు , రాజుగారిని వెతుక్కుంటూ ఈ అరణ్య ప్రాంతాలకు వచ్చాం,'' అన్నాడు.

''ఒరే, మీ రాజభక్తి మెచ్చదగిందే! కాని, మీరెవరికోసం ఇంత శ్రవు పిడ్డారో, ఆ రాజు దు ర్ము ఖు డు , చంద్రశిలా నగరాన్ని ఆక్ర వు ంచాలని బయు లు దేరి, దారిలో ఒక గొప్ప వు ంత్రికుణ్ణీ, కాళీవర్మ అనే వు హావీరు ణ్ణీ అవవూ నించి చిక్కుల్లో పిడిపొయూ డు. అతడు ప్రాణాలతో ఉదయు గిరి నగరం చేరటం అసింభవం. వీ రు పొల్లు వు రే రాజు కొలు వులోనైనా చేరండి,'' అన్నాడు తలారి భల్లూకుడు.

ఆ వూ టలు అర్థంకాక సైనికులు ఆశ్చర్య పొతు న్నంతలో, దు ర్ము ఖరాజు అంగర క్షకుడు అక్కడికి పిరిగెత్తుకుంటూ వచ్చి, ''తలారి భల్లూక ప్రిభో! వెనక వస్తున్న వే వు ంతా ఏను గ ల ఘ ంకారాలు విని, తవు మొండి తొండపుటేనుగును ఏవైనా అడవి ఏను గు లు అడ్డగించినయ్యేవో అను కు న్నావు ,'' అంటూ నేలవీ ద బోర్లా పిడివు న్న ఆటవికుడికేసీ చూసీ, ''ప్రిభో, తవు ఆటవిక నువకుణ్ణి ఏను గ లు తొక్కి చంపీనట్టుందే!'' అన్నాడు.

తలారి భల్లూకుడు, ఆటవికుడి దాపిులకు ఏను గు ను నడిపీ, ''వాడు చచ్చాడను కోను , ఏను గ కుంభస్థలం పేన్ను ంచి పిడ్డ పొటు కు వ్రూ ర్ఛపొల్లు మాటాడు . గట్టిగా వీపిుఁవీ ద చరిచి చూ డు ,'' అన్నాడు.

అంగరక్షకుడు, ఆటవికుడి వీపిుఁవీ ద అరచేతితో గట్టిగా కొడు తూ, ''వ్రూ ర్ఛ నుంచి



బయు టపిడు . నీ యు జవూ ని పీలు స్తున్నాడు ,'' అంటూ కేకపెట్టాడు.

ఆ వెంటనే ఆటవికుడు తుళ్ళిపడి లేచి, పక్కనే వున్న విల్లంబు లను చేతికి తీసు కుంటూ, ''భల్లూకయ్యను అడ్డగించిన వాళ్ళెక్కడ?'' అంటూ సైనికుల కేసీ బాణం ఎక్కుపెట్టాడు.

''అయ్యో, అంగరక్షకా! రక్షించు! రక్షించు!'' అంటూ సైనికులు ఏను గ ల వీ దను ంచి కిందికి దూకేశారు.

అంగరక్షకుడు ఆశ్చర్యపొతూ సైనికుల కేసీ పిరీక్షగా చూసీ, ''వీ రా! నగరం వదిలి అరణ్యానికెందుకొచ్చారు?'' అని అడిగాడు.

ఆ ప్రిశ్నకు తలారి భల్లూకుడు పెద్దగా నవ్వి, ''అదంతా పెద్ద కథ. వీ దు ర్ము ఖరాజు కోటను ఎవడో సావు ంతు డు ఆక్రవు ంచే శాడు ,'' అన్నాడు.



అంతలో అక్కడికి ముందు దుర్ముఖ రాజూ, వెనకగా రాక్షసుడు ఉగ్రదండుడూ, అడవి దొంగలూ వచ్చారు. దుర్ముఖుడు వస్తూనే తన సైనికులను గుర్తించి, "ఒరే మీరీ అరణ్యానికెందుకొచ్చారు?" అని అడిగాడు.

సైనికులు జవాబివ్వబోయేంతలో తలారి భల్లూకుడు ఏనుగు మీదనుంచి దిగి, దుర్ముఖుడితో, "దుర్ముఖా! ఇదే ప్రశ్న నీ అంగరక్షకుడూ వాళ్ళను అడిగాడు. ఏమంత విచారించవలసిన సంగతి కాదు. నీ కోట సామంతరాజు వశమైపోయింది!" అన్నాడు.

"ఎవడా సామంతుడు?" అంటూ రాజు దుర్ముఖుడు కత్తి దూసి, సైనికులతో, "నా కున్న సామంతు డొకడేకదా, సూర్యభూపతి! వాడేనా, కోట ఆక్రమించింది? కోటను మరొకళ్ళ పరంచేసి, పిరికిపందల్లా పారిపోయి వచ్చినందుకు, మీ తల లిప్పుడే నరకబోతున్నాను," అంటూ సైనికుల కేసి దూకబోయాడు.

రాక్షసుడు ఉగ్రదండుడు చప్పున ఒక అడుగు ముందుకు వేసి, దుర్ముఖుడి చెయ్యి పట్టుకుని ఆపి, "దుర్ముఖా, తొందర పడకు, ముందు తలారి భల్లూకుణ్ణుంచీ, మాంత్రికుణ్ణుంచీ నీ తల కాపాడుకునే ప్రయత్నం చెయ్యి. ఆ తరవాత నీ కోట, నీ వశమయేందుకు, మేం అందరం సాయం చేస్తాం," అన్నాడు.

ఆ మాటలతో దుర్ముఖుడు స్థిమితపడి, ఉగ్రదండుడి రెండు చేతులూ పట్టుకుని, "ఉగ్రదండ మహాప్రభో! నాకు చావే తప్పక పోతే, నన్ను రాజ్యం ఏలే రాజుగానే చావనివ్వండి. మీ సాయంతో దుష్టుడైన ఆ సామంతుడి తలను కోట బురుజుకు వేళ్ళాడదీసి, సంతోషంగా తల నరికించుకునేందుకు ఆ భల్లూక మాంత్రికుడి దగ్గరకు వస్తాను," అన్నాడు.

దుర్ముఖుడి దుఃఖం చూసి రాక్షసుడు ఉగ్రదండుడికి చాలా జాలి కలిగింది. అతడు తలారి భల్లూకుణ్ణి సమీపించి, "ఏం, తలారి భల్లూకా! దుర్ముఖుడు కోరిందాంట్లో తప్పేం లేదు, అలాగే చేద్దామంటావా?" అని అడిగాడు.

తలారి భల్లూకుడు, అక్కడున్న వాళ్ళందరి కేసి ఓసారి కన్నార్పకుండా కలయచూసి, "మీరందరూ కలిసి నన్ను మోసపుచ్చాలని చూడటం లేదు కదా?" అంటూ వేళ్ళతో తన గొడ్డలి పిడును పరీక్షించి చూడసాగాడు.



భల్లూకుణ్ణి కోపంతో ఒళ్ళు మరిచిపోక ముందే శాంతపరచటం మంచిదని, ఉగ్రదండుడు నవ్వుతూ అతడి భుజం మీద చెయ్యి వేసి, ''తలారి భల్లూకా, నీ గండ్రగొడ్డలి పదునెలాంటిదో మేం అందరం ఎరిగిందే! భల్లూక మాంత్రికుడు తెమ్మన్న తల, రాజు దుర్ముఖుడిదా లేక రాజ్యం పోగొట్టుకున్న దుర్ముఖుడిదా?'' అని అడిగాడు.

తలారి భల్లూకుడు ఆ ప్రశ్న అర్థం కాని వాడిలా వెర్రిగా తలాడిస్తూ, ''ఉగ్రదండా, నువ్వేదో మడతపేచీ మాటలతో, ధర్మసందేహాలేవో రేపుతున్నట్టున్నది,'' అన్నాడు.

''భల్లూకా! ఈ దుర్ముఖ రాజును రానున్న ప్రాణగండంకన్న, పోయిన రాజ్యాన్ని గురించిన చింత ఎక్కువగా బాధిస్తున్నది. కనక, ద్రోహులైన ఆ సామంతు సూర్యభూపతిని కోటలోనుంచి వెళ్ళగొట్టి, లాంఛనప్రాయంగా కోటా, ఉదయగిరిరాజ్యం రాజు దుర్ముఖుడిదే అనిపించి, ఆ తరవాత అతణ్ణి మాంత్రికుడి దగ్గిరకు తీసుకుపోదాం,'' అన్నాడు.

రాజు దుర్ముఖుడు చేతులు రెండూ జోడించి, ''తలారి భల్లూక ప్రభో! కొద్ది గంటల కాలంలో ఈ లోకం విడవనున్న, నా ఆఖరి కోర్కెను కాదనకండి,'' అన్నాడు.

తలారి భల్లూకుడు అంగీకార సూచకంగా తలాడించేంతలో, ''పదండి! ఇంతకూ ఆ ఉదయగిరి నగరం ఎంత దూరంలో ఉన్నది?'' అన్నాడు ఉగ్రదండుడు.

''అడ్డదారిన అంతా అరగంట ప్రయాణం. నేను ముందుండి దారి తీస్తాను. మన మొండి తొండపు ఏనుగు కుంభస్థలం మీద ఎక్కి కూర్చోమని సెలవా, తలారి భల్లూకయ్యా?'' అన్నాడు ఆటవికుడు.

తలారి భల్లూకుడు సరే అంటూ తల ఊపి, ఏనుగు పైన ఎక్కి కూర్చున్నాడు. రాక్షసుడు ఉగ్రదండుడు, రాజు దుర్ముఖుణ్ణి భుజాలు పట్టుకుని పైకెత్తి, దంతం విరిగిన ఏనుగు పైన కూర్చోబెడుతూ, భల్లూకుడితో, ''తలారి భల్లూకా, నీ అనుమతితో దుర్ముఖుణ్ణి ఏనుగు మీద ఎక్కిస్తున్నాను. కొద్ది క్షణాలపాటైనా తిరిగి రాజు కానున్నవాడికి, ఆ మాత్రం మర్యాద అవసరంగదా!'' అన్నాడు.

రాజు దుర్ముఖుడితో పాటు ఇద్దరు సైనికులు ఒక ఏనుగు మీదా, దొంగల నాయకుడు నాగమల్లూ, అతడి అనుచరులూ, మిగిలిన ఇద్దరు సైనికులూ మరొక ఏనుగు మీదా ఎక్కి, ఆటవికుడు దారి తీయగా అందరూ ఉదయగిరి నగరం కేసి బయలు

దేరారు. రాక్షస ఉగ్రదండుడు రాతిగదను భుజాన పెట్టుకుని పెద్ద పెద్ద అంగలు వేస్తూ, వాళ్ళ వెనకగా నడవసాగాడు.

అరగంట తరవాత అరణ్యం దాటి వాళ్ళు ఒక పెద్ద మైదాన ప్రదేశంలో ప్రవేశించారు. ఎదురుగా ఒక పెద్ద కోటా, దానికి వెనకగా మేడలూ, మిద్దెలతో నగరం వాళ్ళ కంట బడింది. కోటను చూస్తూనే రాజు దుర్ముఖుడు విచారంగా ముఖం పెట్టి, తలారి భల్లూకుడితో, "భల్లూకప్రభో! ఆ సామంతుడు దుర్మార్గుడి దగ్గర ఇప్పుడు కొంత అశ్వబలం, కాల్బలం మాత్రమే ఉందిగదా? అంతైనను, మనమంతా కలిసి పదిమందిమైనా లేము - ఎలా జయించటం?" అన్నాడు.

"ఆహా, ఆ అనుమానం ఇప్పుడా నీకు కలగటం!" అంటూ తలారి భల్లూకుడు వెనక వస్తున్న ఉగ్రదండుణ్ణి పిలిచి, దుర్ముఖుడికి కలిగిన సందేహాన్ని గురించి చెప్పాడు.


రాక్షస ఉగ్రదండుడు రాతిగదను గట్టిగా నేలను కొట్టి, "తలారి భల్లూకా! నీ గండ్రగొడ్డలీ, నా రాతిగదా ఎంతమంది శత్రు సైనికులనైనా హతమార్చగలవు కాని, ఎక్కువ రక్తపాతం లేకుండా, ఆ కోటనాక్రమించిన సామంతుణ్ణి పట్టుకుని తల కొట్టే పథకం ఏదైనా వుంటే బాగుండును," అన్నాడు.

ఉగ్రదండుడు మాట ముగించే లోపలే దొంగ నాగమల్లు ఏనుగు మీద లేచి నిలబడి, "అయ్యా, అలాంటి పథకం గురించి ఇందాకటి నుంచీ నేనాలోచిస్తూనే ఉన్నాను. నేనూ, నా అనుచరులిద్దరం ముందు పోయి, దుర్ముఖరాజు గారిని బందీగా పట్టుకొస్తున్నాం. ఏం బహుమతి ఇస్తారని, ఆ సామంతుణ్ణి అడుగుతాం. అప్పుడు అతడే స్వయంగా కొద్దిమంది అంగరక్షకులతో మన దగ్గరకు రావచ్చు," అన్నాడు.

"ఓ, భేషైన ఉపాయం నాగమల్లూ! ఊఁ, బయలుదేరు," అన్నాడు ఉగ్రదండుడు.


దొంగల నాయకుడు నాగమల్లూ, అతడి అనుచరులూ ఏనుగును దౌడు తీయిస్తూ, కోటకేసి కొద్ది దూరం వెళ్ళే సరికి, హఠాత్తుగా కోట ద్వారం బార్లా తెరుచుకున్నది. లోపలి నుంచి కొందరు అశ్వికులూ, సైనికులూ బయటికి వచ్చారు. -(ఇంకా ఉంది)





అందం-చందం

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజానవేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానంకేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, నువ్వు ఎంతో మేధావివీ, యుక్తాయుక్త విచక్షణాజ్ఞానం గలవాడివీ అని నాకు తెలుసు. అటువంటి నువ్వు ఇలా నిశిరాత్రివేళ, శ్మశానాల్లో శవాల వెంట అర్థహీనమైన తిరుగుళ్లు తిరుగుతున్నావంటే, ఖచ్చితంగా ఏదో చిత్తభ్రమకు లోనయ్యే ఉండాలి. మనిషి ఎంతటి మేధావి అయినా, ఒక్కొక్క బలహీన క్షణంలో చిత్తభ్రమకు లోనై మూర్ఖుడిలా ప్రవర్తించడమనేది లోకంలో తరచు సంభవించేదే. వెనకటికి తన అద్వి



తీయు స్ౌందర్యంతో అపిరవు న్మవు డసిాబర్ర గాంచిన జయు ంత్ర డనే రాకువూ ర ర్ర , ఇటు వంటి చిత్తభ్రమకులోనై ఎంత అవివేకంగా ప్రివర్తించాడో తెలు సి కుంటే, నీకు కను విప్పి కలగక మానదు. అతడి కథ చెబుతాను, శ్రవు తెలియు కుండా, విను ," అంటూ ఇలా చెప్పసాగాడు:

పై ర్వం కాంచనగిరిని పాలించిన రఘు వర్మ అనే వు హారాజుకు, ఇద్దరాడపిల్లల తర్వాత వు గబిడ్డ జన్మించాడు . ఆడపిల్లలిద్దరికీ లేని స్ౌందర్యం ఆ మిూటికంవు లో ఉండడం గవు నించి, రాజదంపితు లిద్దరూ ఆశ్చర్యా నందాలను పొందార్ర . రోజురోజుకూ వు రింత సౌందర్యంతో మెరిసిపోతు న్న కువూ ర డికి, రాజదంపితు లు జయు ంతు డు అసిాబర్ర పేట్టి అల్లార్ర వు ధ్దగా పేంచసాగార్ర .

జయు ంత్ర డి గ్ర ణగణాలు , అతడి ప్ఇ ందర రూ పానికి ఏవూ త్రం తీసిపోయే వికాసూకాస్తి వయు సి వచ్చాక, అతడు తండ్రి పింపిగా ఆరావళీ పిర్వత పాదాల వద్ద మన్న క షి చంద్రుడిగురుకులానికివెళ్ళి, సవు స్త విద్యల్నీ కరతలావు లకం చేసి కుని తిరిగివచ్చాడు .

జయు ంత్ర డు గ్ర ర్ర కులం న్ర ంచి రాగానే, తండ్రి అతడికి పట్టాభిషేకంచేసీ, రాజ్య భారాన్ని అప్పగించాలను కున్నాడు . అయి తే, జయు ంతు డు దాని కంగీకరించక దేశాటన చేసిరావాలన్న కోరిక వెలిబుచ్చాడు. రాజు కొడుకు కోరికకు అభ్యంతరం చెప్పక, ఉత్త వూ శ్వాన్నీ, ఇతర అవసిర సావు గ్రినీ ఇచ్చి, ఆశీర్వదించి పింపించాడు .

ఇల్లు కదిలిన జయు ంత్ర డు వారం రోజుల్లో, దేశానికి తూ ర్పన వార్ర తీరిన వు ణిగిరి పిర్వత శ్రేణు ల వద్దకు చేర్ర కున్నాడు . వాటిలో చాలా ఎత్తయి నది కాంచనగిరి శిఖరం. ఆ శిఖరాగ్ర భాగాన పురాతనమైన దేవీ ఆలయు ం ఒకటి మన్నది. ఆ ఆలయు దేవత అయి న కాత్యా యు నీ దేవిని అర్చించేందు కు యు ~, కిన్నెర, గర్ర డ, గంధర్వాది దేవగణాలు తరచూ వస్తూ మూటాయు న్న ప్రితీతి కూడా మన్నది. దీన్ని గ్ర రించి విన్న జయు ంతు డు , కాత్యా యు నీదేవిని దర్శించాలన్న కోరికతో, కాంచన గిరి శిఖరాన్ని చేర్ర కున్నాడు .

ఆ శిఖరాగ్రభాగం చాలా పిరిశు భ్రంగా మన్నది. ఆలయూ నికి ఎదు ర్ర గా మన్న కోనేర్ర తెల్లని, ఎర్రని కలు వలతో వి లవి లలాడు తు న్నది. జయు ంతు డు కోనేటిలో దిగి స్నాను చేసీ శు చిగా దేవీదర్శనం చేసి కున్నాడు .



అతడు తిరిగి వస్తూండగా, ఆలయ మంటపంలోంచి మృదుమధురమైన వీణా నాదం వినిపించింది. ఆ నాదానికి ఆశ్చర్య పోతూ చూసిన జయంతుడికి, లేత మబ్బు రంగు వస్త్రాల్లో భువన మోహినిలా మెరిసి పోతున్న ఒక దేవకన్య వీణవాయిస్తూ కని పించింది. జయంతుడు సమీపానికి రాగానే ఆమె వీణ కింద పెట్టి చిరునవ్వుతో, "నేను గంధర్వకుమారి చిత్రలేఖను. మీరెవరు?" అంటూ ప్రశ్నించింది.

జయంతుడు కూడా స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, తన వివరాలన్నీ చెప్పాడు.

అన్నీ విన్న చిత్రలేఖ చిరు సిగ్గు వ్యక్తం చేస్తూ, "మా గంధర్వుల్లో నాకు నచ్చినవాడు కనిపించక, నేనింకా అవివాహితగానే ఉన్నాను. మీ రూపం త్రిభువన మోహనంగా ఉన్నది. మనం పెళ్ళిచేసుకుని గంధర్వలోకంలో సుఖ సంతోషాలతో ఉందాం!" అన్నది.


చిత్రలేఖ మాటలకు జయంతుడు క్షణ కాలం ఆశ్చర్యపోయి, "నేనీ దేశానికి కాబోయే రాజును. రాజుగా బాధ్యతలు స్వీకరించ బోయే ముందు, దేశమంతా ఊరూరా తిరిగి ప్రజల కష్టసుఖాలు గమనించాలనే ఉద్దేశ్యంతో బయలుదేరాను. అంతే! ఇక వస్తాను," అంటూ కదలబోయాడు.

చిత్రలేఖ అతణ్ణి వారిస్తూ, "నా మాటలు మీకు అంతగా రుచించినట్టు లేదు. పోనీ కనీసం నన్ను కూడా మీతో బాటు కొన్నాళ్ళు తిరగనివ్వండి!" అంటూ ప్రాధేయపడింది.

జయంతుడు, ఆమె కోరికను నిర్దాక్షిణ్యంగా కాదనలేక, అంగీకరించాడు. చిత్రలేఖ ఆనందిస్తూ వచ్చి అతడి గుర్రం మీద ఎక్కింది.

తర్వాత జయంతుడు, చిత్రలేఖతో సహా అనేక ప్రాంతాల్లో పర్యటించాడు. కాలు పెట్టిన ప్రతిచోటా ప్రజల కష్టసుఖాల్నీ, సమస్యల్నీ తెలుసుకుని, సాధ్యమైనంతగా వారి సౌఖ్యం కోసం పాటుబడ్డాడు. ఎవరు ఏది పెడితే అది ఆనందంగా తృప్తిగా తిన్నాడు. కటికనేల మీద సైతం నిద్రపోయాడు. జయంతుడితో పాటు తిరుగుతున్న చిత్రలేఖకు కూడా ఇవన్నీ తప్పలేదు. ఆమె భూలోకవాసుల జీవనసరళిని గమనించడం ప్రారంభించింది. క్రమేపీ ఆమెకు మానవజీవితంలోని నవరసాలూ గ్రాహ్యం కాసాగాయి.

ఒక రోజున చిత్రలేఖ, జయంతులు అడవి మార్గాన ప్రయాణిస్తూండగా, ఒక



చెట్టు కింద కురూపి అయిన ఒక యువతి దుఃఖిస్తూ కూర్చునివుండడం, వాళ్ళ కంట బడింది. జయంతుడు ఆమెను సమీపించి దుఃఖానికి కారణం అడిగాడు. అప్పుడు జలజ అనే పేరుగల ఆ యువతి ఇలా చెప్పింది: పుట్టుకతోనే కురూపి అయిన జలజ అంటే, ఆమె మేనత్త కొడుకు రాజుకు జాలి, అభిమానం! జలజ మంచి పిల్ల, చదువుకున్నది. ఆ రెండూ నాకు చాలు అంటూ ఆమెను పెళ్ళాడడానికి సిద్ధపడ్డాడు. అయితే, జలజ మేనత్త మాత్రం, అంత కురూపిని తన కోడలైతే, తను నూతిలో దూకి చస్తానంటున్నది! ఇదంతా భరించలేని జలజ తానే చావడానికి నిశ్చయించుకుని అడవికి వచ్చింది. తీరా వచ్చాక ప్రాణాలు తీసుకునే ధైర్యం లేక దుఃఖిస్తున్నది.

జయంతుడు కొంచెం సేపు ఆలోచించి, చిత్రలేఖతో, "దేవకాంతవైన నువ్వు, ఈమె కురూపితనాన్ని చక్కదిద్దలేవా?" అన్నాడు.

దానికి చిత్రలేఖ చిరునవ్వు నవ్వుతూ జలజను సమీపించి, నిశ్శబ్దంగా ఏదో స్మరిస్తూ, ఆమె శిరస్సును మూడుమార్లు నిమిరింది. మరుక్షణం, చూడచక్కని రూపంతో కళకళ్లాడిన జలజ, చిత్రలేఖా జయంతులకు మరీ మరీ కృతజ్ఞతలు చెప్పుకుంటూ ఆనందంగా ఇంటికి తిరుగుప్రయాణమైంది.

జలజ వెళ్ళగానే చిత్రలేఖను అభినందించే ఉద్దేశ్యంతో, ఆమె వైపు తిరిగిన జయంతుడు, చిత్రలేఖ రూపంలో వచ్చిన విపరీతమైన మార్పును చూసి నిర్విణ్ణుడయ్యాడు. క్షణం క్రితం వరకూ త్రిభువన మోహన సౌందర్యంతో మెరిసిపోయిన చిత్రలేఖ ఇప్పుడు కురూపిగా మారిపోయింది. అది చూసి జయంతుడికి నోటమాట రాలేదు.

కొన్ని క్షణాలు గడిచినై. తన సౌందర్యాన్ని జలజకు ధారపోసిందన్న బాధతో జయంతుడు, చిత్రలేఖను, "ఎందుకింత త్యాగానికి ఒడిగట్టావు?" అని అడిగాడు.

ఆ ప్రశ్నకు చిత్రలేఖ ఏమాత్రం తొట్రుపడకుండా, "ఇన్నాళ్ళుగా మీ సాహచర్యం వల్ల, నిస్వార్థసేవ నిరంతరం ఆనందాన్ని స్తుందని గ్రహించాను. అంతే కాక, ఇలా తప్ప మరేవిధంగానూ జలజను రూపసిగా మార్చడం సాధ్యపడదు. అందుకే, నా అందాన్ని ఆనందంగా త్యజించాను," అన్నది.

ఆ జవాబు విని పరమానంద భరితుడైన జయంతుడు, "నువ్వు కురూపివి కానేకా

దివ్యమోహన రూపింతో వెలిగిపోతున్నావు. నిన్ను పరిణయ మాడదలచాను. అంగీకరి స్తావనుకుంటాను!'' అంటూ ఆమె చేయి పట్టుకున్నాడు.


ఆ మరు క్షణం, చిత్రలేఖకు తళుకులీనే పై రూపమేవతా సౌందర్యం వచ్చింది!

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, జయుం తుడు అత్యంత సుందర పురుషుడు. అతడి సౌందర్యాన్ని చూసి సాక్షాత్తూ గంధర్వకన్యే వరించింది. అంతకు ముందు, తనకు దీటైన సౌందర్యవతి కోరి వరించిన క్షణాన ఏవేవో డంబాలు పలికిన జయంతుడు, ఆమె సౌందర్యాన్ని కోల్పోయి కురూపి అయిన సమయంలో, మళ్ళీ అర్థంలేని మాటలు పలికి ఆమెను చేపట్టాడు. జయుంతుడి ఈ రకమైన ప్రవర్తన, చిత్తభ్రమ అవునా కాదా? అతడు తన ఇంగితాన్ని కోల్పోయి అవివే కంగా ప్రవర్తించాడా లేదా? ఈ సందేహాలకు సమాధానం తెలిసి కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది,'' అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "జయంతుడి ప్రవర్తన వయసుకు మించిన మానసిక పరిపక్వతను సూచిస్తున్నది తప్పిస్తే, చిత్ర భ్రమ ఎంతమాత్రమూ కాదు. జయంతుడు మొదటి నుంచీ అందం-చందం లాంటి అశాశ్వతమైన బాహ్యసౌందర్యం కంటే, ఉత్తమ గుణాలే అలంకారాలు గాగల అంత స్సౌందర్యానికే అధిక ప్రాధాన్యతనిచ్చాడు. అందు వల్లనే, నా సౌందర్యానికి తగిన వాడి వంటూ చిత్రలేఖ వరించినా నిరాకరించాడు. జయంతుడితో కలిసి తిరుగుతూ అతడి ఉత్తమ గుణాలనూ, నిస్వార్థతనూ గ్రహించిన చిత్రలేఖ, వాటికి మరింతగా ఆకర్షితురాలై తానూ ఆ బాటనే నడిచింది. ఆ కారణంగా, శారీరక సౌందర్యాన్ని కోల్పోయి నప్పటికీ, పరోపకారం, త్యాగనిరతి లాంటి అలంకా రాలతో, తన అంతస్సౌందర్యానికి మెరుగులు దిద్దుకున్న చిత్రలేఖను, జయంతుడు ఆనందంగా స్వీకరించాడు. అందు వల్లనే చిత్రలేఖకు తన పై రూపసౌందర్యం తిరిగి లభించింది. అది నిస్వార్థపరునికీ, త్యాగానికీ మన్నమహిమ అనుకోవాలి!'' అన్నాడు.

రాజుకు ఈ విధంగా వక్షనభంగంకలగ గానే, బేతాళుడు శవంతో సహామాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం: శ్రీలలిత రచన]





మూడు వందల రోజులూ ఉత్సవాలే!



శ్రీరంగంలోని శ్రీరంగనాథస్వావి దేవాలయు ప్రాంగణంలో యేడాదికి కనీసిం వూడు వందల రోజులు ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. పిదవూడు అంతస్తులతో, దాదాపు 235 అడుగుల ఎత్తయిన ప్రిధాన గాలిగోపురం వునదేశంలోని చాలా ఎత్తయిన ఆలయు గోపురంగా ప్రిసిద్ధిగాంచింది. వునదేశంలోని ఐదు ప్రిధాన వైష్ణవక్షేత్రాలలో శ్రీరంగం ముఖ్యమైనది. తిరుచిరాపల్లికి పదిహేను కి.మీ. దూరంలో ఉన్న ద్వీపం శ్రీరంగం. ఈ దేవాలయు ప్రాంగణంలో ప్రధానమైన శ్రీరంగనాథస్వామి ఆలయుంతో పాటు విశ్వేశ్వర, విష్ణు, దుర్గ, రావు లక్ష్మణ, కృష్ణ, ఆంజనేయ, ధన్వంతరి వెుదలైన ఆలయాలు కూడా ఉన్నాయి. అందువల్ల ఒక దేవుడి తరవాత వురొక దేవుడికి అంటూ ఉత్సవాలు జరుగుతూ ఉంటాయి. ఇక్కడ జరిగే ఉత్సవాలలో ప్రధానమైనద డిసెంబర్ నెలలో వచ్చే వైకుంఠ ఏకాదశి ఉత్సవం.

శతకోటిని అందుకున్న ఆస్తా

2000వ సిం. వే 11 వేకువజావున 5 గం.కు ఢిల్లీలోని ఒక ఆస్పిత్రిలో పుట్టిన ఆస్తా అనే ఆడశిశువు చరిత్రను సృష్టించింది. ఆమె జననంతో భారతదేశ జనాభా శతకోటిని (1,000,000,000) అందుకున్నది. 20వ శతాబ్దారంభంలో వునదేశ జనాభా 230,000,000.

శతాబ్దాంతంలో ఎప్రెత్తం (పిపించ జనాభా 6,000,000,000. ప్రిపించ ఆరోగ్య సింస్థ (WHO) ప్రికారం 2045 సిం. నాటికి భారత దేశం అత్యధిక జనాభాగల దేశంగా ఉంటుంది.





పిశాచిసాయం

గౌరీపట్నంలో గంటమ్మ పూటకూళ్ళు నడుపుతూ ఉండేది. ఒకరోజున ఆమె అర్ధరాత్రిదాకా, వచ్చిన బాటసార్లకు వడ్డన చేసింది. ఇక విశ్రాంతి తీసుకోవాలని ఆమె అనుకుంటూ ఉండగా, ఒక ముసలివాడు అక్కడికి వచ్చాడు.

గంటమ్మ, అతడితో, "వేళకాని వేళ! ఇది అర్ధరాత్రి అయినా, ఈ పూటకూళ్ళమ్మ ఎవరినీ ఆకలితో నిద్రపోనీయదు. క్షణాల మీద వంట చెయ్యగలను. భోజనం చేస్తావా?" అని అడిగింది.


పండు ముసలి తన భుజాన్నుంచి వేళ్ళాడుతున్న జోలెను కిందికి దింపుతూ, "గంటమ్మా! భగవంతుడి దయ వలన, నాకు ఆకలి దప్పులు లేవు. కాస్త ఈ పక్కనున్న అరుగు మీద పడుకోనిమ్మా," అన్నాడు.

ఆ మాటలకు గంటమ్మ ఆశ్చర్యపోతూ, "ఆకలిదప్పులు లేకపోవడానికి నువ్వేమైనా యోగివా?" అని అడిగింది.

ముసలివాడు నవ్వి, "ఒకవిధంగా యోగినే. నా పేరు రామేశం. నాదీ ఈ గౌరీపట్నమే. నేను యవ్వనంలో ఉండగా, నా ఇంటికి అగ్ని ప్రమాదం జరిగింది. తండ్రి, తల్లి, భార్య, చెల్లెలు - ఇలా నా కుటుంబమంతా అగ్నిలో దహనమై పోయింది. నేను విరక్తితో గ్రామం వదిలిపోయాను. అప్పట్లో మీ అమ్మ జోగమ్మ పూటకూళ్ళు నడిపేది. నువ్వా చిన్నపిల్లవు. నీ పేరు నాకు గుర్తుంది. నేను ఊరు వదిలి తీర్థాలూ, పుణ్యక్షేత్రాలూ, నదీ నదాలూ దర్శిస్తూ, ఒక యోగి కరుణవల్ల ఇచ్ఛాశక్తి, దివ్యదృష్టి సంపాయించాను. అందు చేత, నేను ఆకలిదప్పులను అదుపులో ఉంచుకోగలను. ఎవరి భవిష్యత్తు ఎలా ఉండబోతుందో చెప్పగలను," అన్నాడు.

గంటమ్మ కుతూహలంగా, "ఎవరో సామాన్య బాటసారి అనుకున్నాను, క్షమించండి! నా భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పగలరా?" అన్నది.

డా. జొన్నలగడ్డ మార్కండేయులు



రామేశంయోగిలా ఒకసారి కళ్ళు మూసుకుని తెరిచి, గంటమ్మకేసి అబ్బురపడుతూన్నట్టు చూసి, "గంటమ్మా! నువ్వు డబ్బు తీసుకుని అన్నం పెట్టినా, బాటసారుల ఆకలి తీర్చిన అన్నపూర్ణమా భగవంతుడు నిన్ను మెచ్చాడు. నాకు కాలం సమీపిస్తున్నది. నా ఇచ్ఛాశక్తిని, దివ్యదృష్టిని సంతోషంగా నీకు దానం చేసి, శ్రీశైలం వెళ్ళి శివసాన్నిధ్యంలో ముక్తి పొందుతాను. ఈ తెల్లవారు జామున ఊరి చెరువుగట్టున వున్న ఊడల మర్రికింద, వాటిని నీకు ధారాదత్తం చేస్తాను," అన్నాడు.

తెల్లవారు జామున ఇద్దరూ చెరువుగట్టుకు చేరుకున్నారు. గంటమ్మ చెరువులో స్నానం చేసివచ్చింది. రామేశం తనశక్తులను ఆమెకు దానం చేసి, "గంటమ్మా! ఈ యోగశక్తుల్ని ఎట్టి పరిస్థితులలోనూ స్వార్థంకోసం దుర్వినియోగం చేయకూడదు. అలా చేస్తే, నువ్వు మతిభ్రమకులోనై ఊళ్ళు పట్టుకు తిరగవలసివస్తుంది!" అని హెచ్చరించాడు.

గంటమ్మ, ఆ హెచ్చరిక విని తెల్లబోయింది. తనకుపయోగపడని, ఈ శక్తులవల్ల ఏం ప్రయోజనం! ఆమె అలా ఆలోచిస్తున్నంతలో, రామేశం చెట్టు కింది నుంచి లేచి చకచక అడుగులు వేసుకుంటూ క్షణాల మీద కనుమరుగయ్యాడు.

గంటమ్మ దిగులుగా ఇంటికి తిరిగి వచ్చి, తనకున్న శక్తుల్ని గురించిన మాటను పక్కకు పెట్టి, మామూలు పూటకూళ్ళమ్మలాగే జీవించసాగింది.

గంటమ్మలో ఇదివరకటి ఉత్సాహం లేకపోవడం, ఆమె పెంపుడు కొడుకు గోవిందరాజు గమనించాడు. ఒక నాడు అతడు గుచ్చిగుచ్చి రెట్టించి అడిగాక, గంటమ్మ అనుకోకుండా తనకు లభించిన దివ్యశక్తుల్ని గురించి అతడికి చెప్పి, వాటిని ఉపయోగిస్తే తనకు కలగబోయే ప్రమాదాన్ని గురించి వివరించి వాపోయింది.

గోవిందరాజుకు ఇదంతా ఏదో కలలాగా తోచింది. అయినా దానిని గురించి మరవలేకపోయాడు. ఆమర్నాటి మిట్టమధ్యాహ్నం వేళ అతడు ధైర్యంగా చెరువుగట్టునవున్న ఊడలమర్రి దగ్గరకు వెళ్ళాడు. అతడు చెట్టుపైకి ఒకసారి చూసి కూర్చోబోయేంతలో, చెట్టుపైనుంచి ఒక వింత ఆకారం దిగింది. అది పిశాచమని గుర్తించిన గోవిందరాజు నిలువెల్లా వణకసాగాడు.

పిశాచం భయపడనక్కర్లేదన్నట్టు చేయి ఊపి, "నేను, నిన్ను పెంచిన గంటమ్మ పెద్దమ్మకు శక్తులిచ్చిన రామేశం యోగికి తండ్రిని. కుటుంబంతో పాటు వుంటల్లో బలవన్మరణం చెందడంవల్ల, ఇలా పిశాచాన్నయ్యాను. నువ్వా, నీ పెద్దమ్మకు కొడుకుతో సమానం కాబట్టి, ఆమె తన దివ్యదృష్టిని పయోగించి, నీ భవిష్యత్తు చెబితే, అది స్వార్థమే అవుతుంది. కానీ, గంటమ్మకున్న శక్తులవల్ల నీకు శుభం కలిగేలా, నేను చేయగలను," అన్నది.

ఆ మాటలతో గోవిందరాజు మొండిధైర్యం తెచ్చుకుని, "మా పెద్దమ్మ శక్తులు నాకు శుభం కలిగించేలా ఎలా చేయగలవు?" అని అడిగాడు పిశాచాన్ని. అప్పుడు పిశాచి రూపంలోని రామేశం తండ్రి, "నేను మరణించాను కాబట్టి, నాకు బంధుత్వాలు అంటవు. నీ గంటమ్మ పెద్దమ్మను, నా భవిష్యత్తేమిటని అడుగు!" అన్నది.

రామేశం తండ్రి కోరికకు సరేనన్న గోవిందరాజు, ఇంటికి తిరిగి వచ్చి, గంటమ్మకు జరిగింది చెప్పాడు.

తన శక్తుల్ని పరీక్షించుకునే అవకాశం వచ్చినందుకు గంటమ్మ చాలా సంతోషించింది. అయితే, పిశాచి భవిష్యత్తును దివ్యదృష్టిలో చూసి గంటమ్మ గతుక్కుమన్నది. ఎందుకంటే, ఆ పిశాచానికి తన సహాయం వల్ల, పిశాచిరూపం పోయి విముక్తి కలుగుతుంది. ఇది ఒక వేళ తన స్వార్థం అవుతుందేమో అని శంకించి, ఆమె అప్పటికప్పుడే, గోవిందరాజును వెంటబెట్టుకుని ఊడలమర్రి దగ్గరకు వెళ్ళింది.



పిశాచి చెట్టుదిగి వచ్చి గంటమ్మకు నమస్కరించి, "నేను రామేశం తండ్రి నన్న సింగతి విన్నావుకదా! అనాథ ఉంటల్లో మరణంపాలైనవాళ్ళల్లో, రామేశం చెల్లెలైన, నా కూతురు గిరిజ కూడా వుంది. ఇప్పుడా గిరిజ, మన పక్క గ్రామమైన శివపురంలో, నాతమ్ముడి కొడుకైన శివరాజుకు మనమరాలుగా పుట్టి యుక్తవయస్కురాలైంది. దానికి మాటలు రావుగానీ ఇచ్ఛాశక్తి దానికి మాట తెప్పిస్తుంది. ఈ గోవిందరాజుకు, శివరాజు మనవరాలినిచ్చి పెళ్ళి చేయడం, నా కోరిక అని చెప్పు. శివరాజు మంచి ఆస్తిపరుడు గనక, గోవిందరాజుకు పొలం కట్నంగా ఇస్తాడు. అందువల్ల, నీ పేంపుడు కొడుకు ఐశ్వర్యవంతుడవుతాడు. నాకు పిశాచరూపం నుంచి విముక్తి కలుగుతుంది. ఇందులో నీ స్వార్థం అంటూ ఏమీ లేదు, మాన్యం తప్పి!" అంటూ పిశాచం, గంటమ్మకు మరొకసారి నమస్కరించి చెట్టుపైకి వెళ్ళిపోయింది.

పిశాచి మాటలు శ్రద్ధగా విన్న గంటమ్మకు, అన్ని సంశయాలూ తీరిపోయాయి. ఆమె, గోవిందరాజుతో పాటు శివపురంవెళ్ళి, తన యోగశక్తితో శివరాజు కూతురుకు మాటలు వచ్చేలా చేసింది.

గంటమ్మ ద్వారా సింగతంతావిన్న శివరాజు, తనకుమార్తెకు గోవిందరాజుతో పెళ్ళి జరిపించడమే గాక, కొంత పొలం కట్నంగా కూడా ఇచ్చాడు.

గంటమ్మ యోగశక్తుల్ని గురించి చుట్టుపక్కల గ్రామాల్లో తెలిసిపోయింది.

క్రమంగా ధనవంతులూ, వ్యాపారులూ తమతమ భవిష్యత్తు ఎలావున్నదో తెలుసుకునేందుకు ఆమె దగ్గరకు రాసాగారు. గంటమ్మ తన యోగశక్తులతో వాళ్ళకు భవిష్యత్తు గురించి వివరించేది. వాళ్ళు ఇవ్వజూపిన ప్రతిఫలాన్ని తీసుకోవడం స్వార్థం అవుతుంది గనక, వాళ్ళ చేత ప్రజోపయోగకరమైన పాఠశాలలూ, వైద్యాలయాలూ స్థాపించేలా డబ్బు ఖర్చుపెట్టించేది.

ఈ విధంగా, పూటకూళ్ళ గంటమ్మ, యోగశక్తుల గంటమ్మగా నలుగురి చేతా గౌరవింపబడుతూ, సమాజానికి ఉపయోగపడేపనులు చేస్తూ, చాలాకాలం సుఖంగా జీవించింది.



చందమామ కబుర్లు




జనాదరణ పొందిన స్టాంపులు

2002వ సం.లో వెలువరించిన స్టాంపులలో ఎక్కువ జనాదరణ పొందిన స్టాంపేదో తెలుసుకోవడానికి తపాలా శాఖ ఇటీవల ఒక సర్వే నిర్వహించింది. రెలియన్స్ గ్రూప్ సంస్థాపకుడు ధీరూభాయ్ అంబానీ చిత్రంతో వెలువడిన స్టాంపులకు ఎక్కువ ఓట్లు లభించాయి. ఇండియా-జపాన ఫ్రెండ్‌షిప్ సెరీస్ విభాగంలో వెలువరించిన కథకళి స్టాంపు రెండవ స్థానాన్ని పొందింది. కబూకీ అనే జపాన నృత్య నాటికకూ, కథకళికీ దగ్గరి పోలికలుండడం ఇక్కడ చెప్పుకోతగ్గ విశేషం. భారత సేనల ఎవరెస్ట్ పర్వతారోహణ విజయాన్ని చిత్రీకరించే స్టాంపు మూడవ స్థానం పొందింది.

వృద్ధాప్యం అవరోధం కాదు

కెన్యాలోని ఎల్డోరేట్‌లో ఉన్న ఒక ప్రాథమిక పాఠశాలలో కిమానీ ఎంగాంగా మరూగే ఒకటవ తరగతి విద్యార్థి. అయితే ఏంటి? అని మీరు అడగవచ్చు. కిమానీ వయసు 84 సంవత్సరాలు. ఊతకర్ర సాయంతో పాఠశాలకు వెళతాడు. ఆయన సహవిద్యార్థులందరూ ఆరేడు వయసుల బుడతలే. కిమానీ కెన్యా స్వాతంత్ర్య యోధుల పెన్షన్ పుచ్చుకుంటున్నాడు. డబ్బును లెక్కపెట్టడానికి కూడా కష్టపడేవాడు. పవిత్ర బైబిలను చదవలేకపోతున్నానని కూడా అతడు బాధపడేవాడు. 2002లో కెన్యా ఉచిత ప్రాథమిక విద్యను చట్టం చేసింది. ఈ కారణాల వల్ల ఆయన కూడా బడికి వెళ్ళి చదవాలని ఆశపడి, జీవితంలో ప్రప్రథమంగా బడిలో చేరాడు.




కిమానీకి 32 మంది మనవలున్నారు. వారిలో ఇద్దరు అదే బడిలో చదువుతున్నారు. అయినా వాళ్ళు ఆయనకు స్కూల్లో 'సెనియర్స్'.

అస్సాం జానపద కథ

బెదిరి పోయిన రాక్షసుడు!

ఒక పూర్వకాలపు గ్రామంలో ఇద్దరు స్నేహితులు ఉండేవారు. వింత పరిస్థితిలో వాళ్ళిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. వాళ్ళల్లో ఒకడి పేరు మొయిత్రా; రెండవ యువకుడి పేరు జగన. మొయిత్రా పుట్టుగ్రుడ్డి. జగన చిన్నప్పటి నుంచే అవిటివాడు. తమ ఇంటి పనులేవీ చేసుకోలేక పోవడం వల్ల ఇద్దరు యువకులూ గ్రామ సమీపంలో మర్రి చెట్టు కింద కూర్చుని, పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ కాలక్షేపం చేసేవాళ్ళు. అదృష్టవశాత్తు తమకే గనక సంపదలు కలిగితే తమ జీవితాలు ఎలా మారగలవో ఊహించుకుంటూ తరచూ పగటికలలు కనేవాళ్ళు.

అవి బిహూ పండుగ రోజులు. ఎక్కడచూసినా ఆటపాటలు, వినోదాలతో గ్రామం గ్రామమంతా సందడిగా మారింది. ఉత్సవంలో పాల్గొనడానికి ఇరుగు పొరుగు గ్రామ ప్రజలు కూడా వచ్చారు. ఎలాగైనా పండుగ సంబరాలను చూసి ఆనందించాలని మిత్రులిద్దరూ చాలాసేపు చర్చించుకున్నాక ఒక పథకం రూపొందించారు. చూపులేని మొయిత్రా, నడవలేని జగన్‌ను భుజాలపైకెత్తుకుని నడుస్తూ, అతడు ఎటు వెళ్ళాలో చెబుతూ, అక్కడి వింతలను, విశేషాలను చూసి వివరిస్తాడన్న మాట. దృఢమైన శరీరంతో పుష్టిగా ఉన్న మొయిత్రాకు, బక్కగా ఉన్న జగన్‌ను మోయడం కష్టమేమీ కాదు. అలా బయలుదేరిన మిత్రులు, ఒకరి సాయంతో మరొకరు పండుగ వినోదాలను చూసి, విని ఆనందించారు.



బిహూ పండుగ వెళ్ళిపోయింది. అయితే, ఇద్దరు మిత్రులు సంతృప్తికరంగా ఉండడంతో తమ పథకాన్ని కొనసాగించాలనుకున్నారు. ఇంతవరకు వెళ్ళని ప్రాంతాలకు వెళ్ళడం ప్రారంభించారు. ఒకనాడు చెట్టుకింద కూర్చున్న జగనతో, ''అయినా, ఒక పనీ పాటూ లేకుండా మనం ఎన్నాళ్ళని ఇలా ఈ గ్రామంలో ఉండడం?'' అన్నాడు మొయిత్రా.

''అవును, మిత్రమా! మన అంగ వైకల్యం చూసి మనకెవరూ ఏ పనీ ఇవ్వరు. మనం మరెక్కడికైనా వెళ్ళడం మంచిది అయినా, ఒక్క విషయం తలుచుకుంటేనే భయంగా మారింది,'' అన్నాడు జగన.

''ఏమిటది?'' అని అడిగాడు మొయిత్రా.

''ఇక్కడికి నగరం చాలా దూరం కదా? నువ్వు నన్ను అంత దూరం మోయగలవా?'' అన్నాడు జగన విచారంగా.

''సునాయాసంగా మోసుకుపోగలను. నా

బలం గు రించి నీకు తెలియ దు . ఒకవేళ అలిసి పోతే, అక్కడక్కడ కాస్సేపు ఆగి, అలసట తీర్చు కుని, ఆ తరవాత బయలుదేరుదాం. అంతే కదా?'' అన్నాడు మొయిత్రా.

మర్నాడు తెల్లవారగానే మిత్రులిద్దరూ గ్రామం లోని గుడికి వెళ్ళి మొక్కుకుని తమ సాహసోపేత ప్రయాణం ప్రారంభించారు. మార్గానికి ఇరువైపులా కనిపించిన అందమైన దృశ్యాలను జగన్ వివరిస్తూ వెళ్ళడం వల్ల, మొయిత్రాకు అతన్ని తన భుజాల మీద మోయడం అంత కష్టమనిపించలేదు.

దారిలో విశ్రాంతి కోసం ఆగిన ఒక చెట్టు కింద చిన్న డప్పు జగన్‌కు కనిపించింది. కొంతసేపు చెట్టునీడన సేద దీరాక, దేనికైనా పనికివస్తుందన్న ఉద్దేశంతో ఆ డప్పును తీసుకుని మిత్రులిద్దరూ మళ్ళీ తమ ప్రయాణాన్ని కొనసాగించారు.

మరి కొంత దూరం వెళ్ళాక దారిపక్కన వాళ్ళకొక బావి కనిపించింది. బావి పక్కన చిన్న తాడు కనిపించడంతో, దానిని కూడా తీసుకుని మళ్ళీ ప్రయాణం సాగించారు. జగన్, డప్పును తాడుకు కట్టి, దాన్ని భుజాన తగిలించుకున్నాడు. మరికొంత దూరం ముందుకు వెళ్ళాక, వాళ్ళకు చుట్టూ చెట్లున్న ఒక కొలను కనిపించింది. కొలనులో నీళ్ళు తాగి చెట్ల నీడలో కొంతసేపు విశ్రాంతి తీసుకున్నారు. అలా కూర్చున్నప్పుడు ఒక తాబేలు తమ కేసి రావడం జగన్ గమనించాడు. దానిని గురించి మొయిత్రాకు చెప్పి, ''దానిని మనతో తీసుకువెళదామా? వదిలి వెళ్ళిపోదామా?'' అని అడిగాడు.

''తాబేలు వల్ల మనకేంటి ఉపయోగం?'' అన్నాడు మొయిత్రా అనుమానంగా.

''అది మనకు ఉపయోగపడదని కూడా చెప్పలేం కదా? మునుముందు ఎలాంటి అవసరం ఏర్పడుతుందో, ఏమో! పైగా తాబేలు మనకేసి రావడం చూస్తే, దానికి కూడా మనతో రావాలని ఉన్నట్టుంది,'' అన్నాడు జగన్.

''సరే తీసుకో,'' అన్నాడు మొయిత్రా.

జగన్ తాబేలును పట్టుకుని జాగ్రత్తగా తాడు రెండవ కొసకు కట్టి భుజానికి తగిలించుకున్నాడు. ఎండ చల్లబడ్డాక అక్కడి నుంచి బయలుదేరారు.

సూర్యాస్తమయం అవుతున్నా వాళ్ళు అడవిని దాటలేక పోయారు. మెల్లగా చీకటి కమ్ముకుంటున్నది. మొయిత్రా బాగా అలిసిపోయాడు. ''ఈ రాత్రికి తలదాచుకోవడానికి చోటు చూసు



కోవాలి,'' అన్నాడు.

మొయిత్రా భుజాలపైకూర్చున్న జగన్ చుట్టుపక్కలు ఒకసారి కలయజూస్తూ, ''దూరంలో ఒక ఇల్లు కనిపిస్తోంది. ఇదే బాటలో ఇంకా కొంత దూరం వెళ్ళాలి. వేగంగా నడువు మిత్రమా,'' అన్నాడు.

కొంతసేపటికి ఇంటిని సమీపించారు. మనుషుల జాడ కనిపించలేదు. మెల్లగా లోపలికి వెళ్ళారు. ఒక గదినుంచి పెద్దగా గురక శబ్దం వినిపించింది. జగన్ అటుకేసి చూశాడు. భయంకర రూపంతో ఒక రాక్షసుడు నిద్రిస్తుండడం కనిపించింది. ఇద్దరూ ఒక్క క్షణం




హడలి పోయారు. అయినా అప్పటికే బాగా రాత్రయి పోయి ఉండి గనక, పడుకోవడానికి వేరొక చోటు వెతుక్కుంటూ వెళ్ళ లేక పోయారు. రాక్షసుడు నిద్ర పోతూన్న గది తలుపుకు వెలుపలివైపున గొళ్ళెం వుండడం జగన్ గమనించాడు. అంటే తలుపు మూసి గొళ్ళెం వేసుకుంటే రాక్షసుడు బయటకు రాలేడన్నమాట! శబ్దంరాకుండా వెంటనేఆ పని చేసి ఇద్దరూ వేరొక గదిలోకి వెళ్ళి తలుపు మూసుకుని, లోపలి నుంచి గొళ్ళెం వేసుకున్నారు. ఆశ్చర్యం ఏమిటంటే ఆగదిలో కావలసినంత ఆహార పదార్థాలు కనిపించాయి. ఇద్దరూ కడుపునిండా తిని పడుకున్నారు. జగన అప్పుడప్పుడూ లేచి పక్కగది నుంచి ఏదైనా అలికిడి వినిపిస్తుందా అని కిటికీగుండా గమనించసాగాడు.

తాబేలు కదలడం వల్ల, డప్పు కింద పడడంతో హఠాత్తుగా శబ్దం వినిపించింది. దాంతో రాక్షసుడికి మెలకువ వచ్చింది. లేచి చూసి తనగది తలుపు మూసి ఉంది ఎవరా అని ఆశ్చర్యపోయాడు. "నా ఇంటికి వచ్చి ఇలాంటి తుంటరి పని చేసే ధైర్యం ఎవరికుంది?" అనుకుంటూ కోపావేశంతో తలుపు దబదబా బాదుతూ, "తలుపు తెరువు" అన్నాడు గట్టిగా.

తలుపు కొంతసేపు బాదాడు. కాని, అవతలివైపు నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదు. "మనం ఇంతకన్నా గట్టిగా శబ్దం వచ్చేలా బదులివ్వాలి," అని మొయిత్రా మిత్రుడి చెవిలో చెప్పాడు.

రాక్షసుడు కేకలు పెడుతూ, తలుపు బాదడం వల్ల వచ్చే శబ్దం కన్నా, ఎక్కువ శబ్దం వచ్చేలా జగన డప్పును వాయించాడు. దాంతో రాక్షసుడికి కంగారు పుట్టి, "అవతలి గదిలో నాకన్నా శక్తిమంతుడైన రాక్షసుడు ఉన్నాడా ఏం?" అన్న భయంతో, "ఎవరు నువ్వా?" అని ప్రశ్నించాడు.

"మొదట నువ్వెవరో చెప్పు!" అని గద్దించాడు మొయిత్రా కఠినమైన కంఠస్వరంతో.

"నేనొక రాక్షసుణ్ణి," అని సమాధానమిచ్చాడు రాక్షసుడు.

"నేను రాక్షసులకు రాజును," అన్నాడు మొయిత్రా.

"గదమాయించకు! నువ్వు మహారాక్షసుడివి అనడానికి ఆధారం ఏమిటి?" అన్నాడు రాక్షసుడు.

"మొదట నీ గొప్పేమిటో రుజువు చెయ్, చూద్దాం!" అని అడిగాడు మొయిత్రా.

రాక్షసుడు తన తల మీద జడలు కట్టిన జుట్టు నుంచి ఒక జడను లాగి పక్కగదిలోకి విసిరికొట్టాడు. అది ఇనుపకడ్డీలా దభీమంటూ నేలమీద పడింది. "నా తలమీద వెంట్రుకలే అంత దఢంగా ఉంటే, ఇక నా బలం ఎలాంటిదో ఊహించుకో," అన్నాడు రాక్షసుడు.

మొయిత్రా జగనను భుజాలపైకెత్తుకుని తమ వద్ద మున్న తాడును అవతలికి విసిరివేయమని, "నా ఒక్క వెంట్రుక ఎంత దఢంగా ఉందో

చూశావా? ఒక్క వెంట్రుకతో నీ కాళ్ళు చేతులు బంధించగలను," అన్నాడు గట్టిగా.

రాక్షసుడు ఇప్పుడు నిజంగానే బెదిరిపోయాడు. తన బలాన్ని నిరూపించడం ఎలా? వాడు ఆవేశంగా తన తలలోని ఒక పేనును తీసి, "చూడు ఇది నా తలలోని పేను. కప్పంత పెద్దదిగా ఉంది. ఇప్పుడైనా ఒప్పుకుంటావా నేను నీ కన్నా బలవంతుణ్ణని," అన్నాడు.

మొయిత్రా వెంటనే సమాధానం చెప్పలేక ఊరుకున్నాడు. తన వద్ద ఉన్న తాబేలు గుర్తుకు రాగానే, జగన దాన్ని తీసి కిటికీ గుండా పక్క గదిలోకి విసిరాడు. "నీ పేనును నేను నా కాలివేలితో క్షణంలో చంపగలను. నా తలలోని ఈ పేనును నీ కాలితో నలిపి చంపగలవేమో చూడు. నీ తరం కాదు!" అన్నాడు మొయిత్రా హేళనగా.

రాక్షసుడు అమిత ఆగ్రహంతో తాబేలును కాలితో తొక్కాడు. చిప్పగట్టిగా ఉండడం వల్ల అది చావకుండా అలాగే ఉంది. పక్క గదిలో ఉన్న ప్రత్యర్థి తనకన్నా బలశాలి అన్న నిర్ణయానికి వచ్చాడు రాక్షసుడు. ఇక వాణ్ణి ఎదిరించడం లాభం లేదనుకుని తన వ్యూహం మార్చాడు.

"సరే, నీ గొప్పతనాన్ని అంగీకరిస్తున్నాను. దయచేసి వెలుపలికి రా. నీ స్నేహం కోరుతున్నాను. మనిద్దరం కలిసి హాయిగా బతుకుదాం," అన్నాడు.

"అదేం కుదరదు. రెండు కత్తులు ఒక ఒరలో ఇమడవు ఒకే చోట ఇద్దరు రాక్షసులు ఉండడం అసాధ్యం. ఇప్పుడే నీ పేనును రుచి చూశాను. నువ్విక్కడే గనక ఉంటే, మధ్యాహ్న భోజనంగా నిన్ను విందు చేసుకుంటాను. వెలుపలికి రమ్మన్నావా?" అని గద్దించాడు మొయిత్రా.

"వద్దు, వద్దు. నేను ఇప్పుడే ఇక్కణ్ణించి వెళ్ళిపోతాను. నా సంపదలన్నిటినీ అనుభవిస్తూ నువ్విక్కడే ఉండు" అన్నాడు రాక్షసుడు.

"అందుకు నాకభ్యంతరం లేదు," అని మొయిత్రా అంటూండగా జగన తలుపు గొళ్ళెం తీశాడు. రాక్షసుడు ప్రాణభయంతో, తిరిగి చూడకుండా పరిగెత్తిపోయాడు.

మిత్రులిద్దరూ రాక్షసుడి గదిలోకి వెళ్ళి చూశారు. అక్కడెన్నో వెండి ఆభరణాలు, మణులు, మాణిక్యాలు ఉన్నాయి. మిత్రులు కావలసిన వాటిని తీసుకున్నారు. రాక్షసుడి పడక పక్కన ఒక కాటుక భరిణ కనిపించింది.

"మొయిత్రా, ఈ కాటుక నీ కళ్ళకు రాసుకో," అంటూ దానిని తీసి ఇచ్చాడు జగన. దానిని పూయగానే మొయిత్రా కళ్ళు కనిపించసాగాయి. అక్కడే మరొక సీసాలో తైలంలాంటిది కనిపించింది. దానిని కాళ్ళకు మర్దించగానే, జగన కాళ్ళు శక్తిని పుంజుకున్నాయి. అతడు హాయిగా నిలబడి ఉత్సాహంగా నడవసాగాడు. అవిటితనం పోయింది.

ఆ తరవాత తమ గ్రామం చేరుకున్న మిత్రులు, ఏ చీకూ చింతా లేకుండా హాయిగా ఉంటూ, తోటివారికి తగిన సాయం చేస్తూ చిరకాలం సంతోషంగా జీవించారు.






పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి



ఈ కింది కథను చదవండి:

అవి మృగయావినోదానికి (అడవుల్లో వేటాడడానికి) తరచూ ప్రజలు వచ్చే రోజులు. వేటాడేవాళ్ళు మరీ ఎక్కువ కావడంతో ఒక్కొక్కసారి చాలా జంతువులు చంపబడేవి. జంతువులను రక్షించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టి వేటాడడానికి లైసెన్సు పొందాలన్న నిబంధన విధించింది.

ఒకరోజు విజయ్, కుమార్ అనే ఇద్దరు మిత్రులు వేటాడుతున్నారు. ఉన్నట్టుండి లైసెన్సు తనిఖీ చేసే ప్రభుత్వ అధికారులు ఎదురుపడ్డారు. ఇద్దరు మిత్రులూ ఒక్క క్షణం హడలిపోయారు. ఆ తరవాత విజయ్ పరుగు లంకించుకున్నాడు. అధికారులు వాణ్ణి తరుముకుంటూ వెళ్ళి, అతి కష్టం మీద పట్టుకున్నారు. విజయ్ ఏమాత్రం తొణక్కుండా, జేబులోంచి లైసెన్సు తీసి చూపాడు. అధికారులు తబ్బిబ్బయ్యారు. ''లైసెన్సు ఉండి కూడా మమ్మల్ని చూడగానే ఎందుకలా పరిగెత్తావు?'' అని అడిగారు అధికారులు ఆశ్చర్యంగా.

- విజయ్ ఇచ్చిన సమాధానం ఏమిటి?
- అసలు వాడు ఎందుకలా పరిగెత్తాడు?
- వాడి సమాధానం విన్న అధికారులు ఏం చేశారు?

100-150 మాటలతో కథను ముగించి మాకు పంపండి. కవరుపై 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్‌ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2004

పేరు ________________________ వయసు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ______________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

___________________________________ పిన్‌కోడ్ ______________

తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097

THE ADVENTURES OF G-man



యాతన ద్వీపంలో పిక్నిక్
3 భాగం

అందించేవారు



POWER SUPPLY



Visit: www.parleproducts.com

బాగా డబ్బున్న, శక్తివంతుడైన టెరోలీన్, నేర భయవిహ్వలిత విశాల సామ్రాజ్యానికి అధిపతి. చట్టానికి కట్టుడివున్నట్టుగా చెలామణీ అవుతూ పిల్లన్ని అపహరించి వాళ్ళ జీవాధార శక్తిని శాశ్వతమైన యవ్వనాన్ని పొందేందుకు వినియోగించడం కోసం.

టెరోలీన్ యొక్క స్మోకింగ్ పైప్, వదలే గాస్, తన విరోధిని పడగొట్టగలుగుతుంది. ఆ పైప్ చివరవగల విరుగుడు వలన ఆ దుష్ప్రభావం అతడిపై పడదు.



టి-టవర్
టెరోలీన్ యొక్క ప్రధాన కార్యాలయం. దానో హై-టెక్ ఆయుధాలూ, న్యూక్లియర్, కెమికల్, బయలాజికల్ యుద్ధయంత్రాంగపు లేబ్స్. టార్చర్ ఛాంబర్స్, చీకటికొట్లు భూమి లోలోపలగా ఉన్నాయి.

టెరోలీన్ నియంత్రణ క్రింద, తరిఫీదైన ఆగంతకుల దళం, అంగరక్షకులూ, రోబోమెన్ ఉన్నారు. మృత్యువ్యూహాలువేసే ఆయుధాలతో, టెరోలీన్ యొక్క కుతంత్రాల కోరికలను నెరవేర్చడానికి ఎల్లవేళలా సంసిద్ధం.



తన పాపిష్టి పథకాలకి డబ్బుకోసం, అతడు డ్రగ్స్ని, కల్తీ ఆహారద్రవ్యాల్ని మార్కెట్ చేస్తాడు.



అతని చేతికర్రలోగల చిన్న స్క్రీన్లో తన సామ్రాజ్యంలో జరిగేవి చిత్రాలుగా కనిపిస్తాయి.

టెరోలీన్ బట్టలు స్టీల్టన్ అనే ఉక్కు తీగలూ ప్రత్తి నూలుతో చేయబడతాయి. అణువిస్ఫోటంలో వాటి క్రీజ్ పోగొట్టుకోవు.

అచ్చంగా తనలాగే టెరోలీన్ సోదరుడి లాగే కనిపించే ఆ వ్యక్తిని చూసినది అతికొందరు. వాళ్లెవరూ సజీవంగా లేరు.



హఠాత్తుగా తప్పించుకోడానికి టెరోలీన్ షూజ్లో, శక్తిగల జెట్స్, లోపలే అమరివున్నాయి.


SURYARAJ

ఇండియన్ ఆర్మీ 4వ రెజిమెంట్ ఆఖరి యుద్ధాన్ని చేసారు ఆ రోజున.
హిమాలయాల ఎత్తుల్లో శత్రువు దొంగదెబ్బ తీసే వ్యూహంలోకి చొరబడుతూ.








వదిలేసిన ఆ అంతరిక్ష నావలో, మరో లోకపు శక్తి రూపం మేజర్ సూర రాజ్ పైన అనేక టెస్ట్‌లు చేస్తుంది.
భవిష్యవాణి చెప్పిన వ్యక్తి ఇతడేనా?
అతని ఆత్మ పవిత్రమేనా?
ఇతడి మనసు దిట్టమేనా?
సహాయం కోసం లోకపు ఆర్తనాదానికి జవాబు ఇతడేనా?
ఈ సాహసకృత్యాలన్నీ చేసేందుకు అతడు తగువా?
అతడు మంచికోసం పోరాడగలడా?
చూస్తే అలాగే అనిపిస్తోంది...
కానీ మొదట అతన్లో పరివర్తన తేవాలి ఇలా...



ఈ భూమిని పరిరక్షించే ఏలియన్ గార్డియన్స్ గాలించేది ఈ అతీత వ్యక్తి కోసమే. దురాశ, ద్వేషం, క్రూరత్వం, అహంకారంతో చల్లని భూమాతను విధ్వంసంచేసే అవాంతరాన్ని మట్టుబెట్టే ఒకేఒక శక్తి ఇది.

గోళం

చివరికి, గోళం చేసిన దశాబ్దపు అన్వేషణ ముగిసింది. ఒక నూతన కర్తవ్యం చోటుచేసుకుంది. జీ-మేన్ చెడుతో చేసే పోరాటానికి తోడ్పడుతూ, దారిచూపుతూ ప్రోత్సాహించేందుకోసం.



జీ-బ్యాండ్, ప్రపంచంలో జరిగే ఘాతుకకృత్యాల సంకేతాన్నిస్తుంది.
భూమి చుట్టూ పరిభ్రమించే వ్యోమ నేత్రాలతో గోళంతో, ఉపగ్రహాలతో.





జీ-మేన్, స్పెషల్ ఫార్ములా పార్లే-జీ
బిస్కట్స్‌నుంచి తన శక్తులని పొందుతాడు.



ఘాతుక కృత్యాలతో తలపడనప్పుడు,
జీ-మేన్ యొక్క ఉనికి మేజర్ సూర్యరాజ్,
స్కూల్‌లో ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్..
విద్యార్థులు అతన్ని ప్రేమిస్తారు, గౌరవిస్తారు.

ఇప్పటిదాకా జరిగిన కథ... టెరోలీన్, ఒక బస్సులో వెడుతున్న స్కూలు పిల్లలందరినీ అపహరించి, వాళ్ల జీవాధార శక్తిని పీల్చుకుని తనకు ఆ శక్తిని బదిలీచేసే భయంకరమైన యంత్రంలో పెడతాడు. ఆ విధంగా తాను యవ్వనంతో ఎప్పుడూ అలా నిలిచివుండేందుకోసం. జీ-మేన్, యాతన ద్వీపంలో ఒక రహస్య స్థలానికి చేరుకుంటాడు, కాని అతడు మొదటగా టెరోలీన్ యొక్క భారీ ఎత్తులోగల సేనను ఓడించాలి. టెరోలీన్ స్థితి అయింటిక అయోమయంగా... ఇక చదవండి.

వెయ్యి సైనికులు చుట్టుముట్టడంతో...



జీ-మేన్ అగ్నిగోళంలా మారతాడు.



పూర్తి బెటాలియన్ పైకి చంగుమని దూకుతాడు.

దాని మహాకాంతిలో మనిషీ, యంత్రాలు చిమ్మచీకట్లో.



ఆ ద్వీపాన్ని కొత్త పనిముట్లతో చిందరవందర చేస్తుంది.

మరోకచోట...

కోపంతో మండిపడి బొబ్బలెడతాడు.

తన ఆర్మీ నాశనమైందని
కనుగొంటాడు

ఆ ఆహ్హా !
నామకులరా పనికిరాని
చవటలున్నారు.
వీ-ప్లాక్‌కి సమయమిది.

టొరోలీన్ తన
సింహాసనం పైగల
మీటను నొక్కుతాడు.

క్రిందినుంచి రెక్కలు బయటికొస్తాయి.

ఒక గ్లాస్ కేస్ అతని చుట్టూరా కప్పుతుంది.

ఆ సింహాసనాన్ని విమానంలో పెట్టేసాడు.



నా పనిలో జోక్యం కలిగించుకోకుండా ఉండలేవా టీ-మేన్



కుదరదు టెరోలీన్!
ఎక్కడెక్కడో నేనక్కడనుకో.

జీ-మేన్ తన శక్తి కిరణాలతో పిల్లల్ని ఫైబ్రెగ్లాస్ నుంచి విడిపిస్తాడు.
ఒక్క నిముషం ఆలస్యమైనా ప్రాణగండమవుతుంది.










తర్వాతి రోజున.
మరొక కుటుంబి దాదాపు విజయం


మేజర్ సూర్యరాజ్ బుజాన్ని ఒకరు తట్టుతారు.


అది తన తోటి ఉద్యోగిని.
పిక్నిక్ బస్‌లోని టీచర్.
నిన్న మీరక్కడ ఉండవలిసింది. నిజంగా !


జీ-మేన్ యొక్క మరిన్ని సాహసకృత్యాలకోసం, రాబోయే సంచికలకోసం ఎదురుచూడండి.

నాకు రంగు వెయ్యండి కళకళగా, సరదాగా.



విద్యాధికారి


కాంచనపురిని పరిపాలించే చం(దుసృ ఢు వు ంచి పరిపాలనాదప ఢు . తం(డి తర్ర వాత అతి పిన్నవయ స్సు లోనే సింహాసనాన్ని అధి ష్ఠించి, అతడు పరిపాలనాపరంగానే కాక, సాపూ జికంగా కూడా చాలా పూ ర్పులు తీసు కు వచ్చాడ్ర . యువకుడ్ర , సంస్కరణాభిలాషీ కావడంచేత, విద్యాబోధనలో పూ ర్పురావాలని తలచాడ్ర , చం(దుసృ ఢు . ఆస్థాన విద్వాంస్సు లనూ , రాజగ ర్ర మనూ , (పప్తు ఖకవి, పండి తు లనూ ఆహ్వానించాడు . స్సు దీర్ఘచర్చల అనంతరం, రాజ్యమంతటా ఒకే విధమైన విద్యాబోధన జరగాలనీ, విద్యార్థు లు వేద వేదాంగాల్ని అభ్యసిస్తూనే, తవు కిష్టమైన వ త్తి విద్య, సాపూ జికనీతి, రాజనీతి వంటివి కూడా తప్పని సరిగా నేర్వాలనీ, వార్ర నిర్ణయి ంచార్ర . ఆపత్సవు య ంలో ఆత్మర ణ కూడా వు ఖ్యమే! అందు చేత, శారీరక ద ఢత్వం కోసం యు వ కులు , వ్యాయూ వు ం, శస్త్రాస్త్ర విద్యలూ కూడా నేర్వాలని నిర్ణయు ం జరిగింది.

ఇందుకుగాను, సమర్థుడైన ఒక విద్యా ధికారిని నియ వి ంచి, ఆయ న ఆధ్వర్యంలో రాజ్యంలోని గ ర్ర కులాలన్నీ (పవూ ణాలకు అన్ర గ ణంగా నడ్ర చు కోవాలని తీర్మానించార్ర .

అయితే, విద్యాధికారి పదవి సామాన్యమై నది కాదు గనక, ఆ పదవిని అలంకరించే వ్యక్తిగొప్ప విద్యావంత డూ , య్సూ క్తాయు క్తాలు ప ణ్ణంగా తెలిసినవాడూ అయ్యి ఉండాలి. ఇందు కుగాను , రాజు చం(దుసృ ఢ్ర , విద్యాధి కారిని నియ వి ంచే అధికారం, రాజగ ర్ర మా పూ చాం(దభట్టు కు అప్పగించాడ్ర .

వు ంచి ఉన్నత స్థానం, రాజుగారి వద్ద (పత్యేక (పాపకం, తగిన పారితోషికం లభించే విద్యా ధికారి పదవి కోసంసహజంగానే పోటీమొదల య్ర ంది. ఎంతో వు ంది యు వకులు తవు అద ష్టాన్ని పరీ ి ంచు కోవడానికి రాజధానికి రాసాగార్ర . రాజగ ర్ర మాచూ చాం(దభట్టు అనన్య సామాన్యమైన మేధావి. ఆయన అభ్య ర్థులన్ర వు ంద్ర గానే వ్యక్తిత్వ ç ³ È„æþËN

నందిరాజు పద్మలతాజయరాం



గు రిచేసీ, ఆ పీవృ్మట వక్షఖిక పిరీ ౕలు నిర్వహించదలచాఢు . ఈ విధంగా, వ్యక్తిత్వ పరీక్షలలోనే చాలామంది వెనుదిరగవలసి వచ్చింది.

కాంచనషిఖిరాజ్యంలోని పి ందరవరం అనే గ్రావు ంలో, ఇంద్రదత్తు ఢు అనే యు వ కుఢు ండేవాఢు . అ తఢు గు రు వు ఖంగా శాస్త్రాలన్నీ నేర్చి, చిన్నతనంలోనే కాశీ వెళ్ళి గొప్పి పాండిత్యం సింపాు ంచాఢు . తర్వాత, తన స్విగ్రావూ నికి తిరిగివచ్చాక, తను నేర్చిన విద్యలను ఇతరు లకు బోధించాలన్న కుతూ హిలం కలిగింది. ఆ తరు ణంలోనే ఇంద్ర దత్తు డికి, రాజాస్థానంలో విద్యాధికారి పిదవి విషయం తెలియవచ్చింది. అతడు వెంటనే రాజధానికి బయు లు దేరాఢు .

రాజధాని చేరిన తర్వాత, ఇంద్రదత్తు ఢు ఒకపి టకూళ్ళ ఇంటిలో బసిచేశాఢు . రెంఢు రోజులపాటు రాజధానీ నగరం అంతా కలయు తిరిగి వు ఖ్యవై న ఎన్నో విషియూ లు తెలు సి కున్నాఢు . ఎందరో యు వకులు తవు ప్రావీ ణ్యాన్ని ప్రిదర్శించాలనే తపినలోవున్నారని, అతడికి అర్థవు య్యి ంది. అభిరు చివున్నా అవ కాశం లేక ఎందరో యు వకులు విద్యార్జన చేయు లేక పొవడం అతణ్ణి కలవరపిరిచింది.

వ్రూ డవ రోజు ఉదయూ న్నే ఇంద్రదత్తు ఢు , రాజగురువు దర్శనార్థం వెళ్ళాడు. ఆ సమ యు ంలో అక్కడ తు దిపాటీకి సేైనికాధికారి కొఢు కు ఢు ర్జయు ఢు , కోశాధికారి కొఢు కు విక్రవు ఢు వు గిలారని అతడికి తెలిసింది.

ఇంద్రదత్తు డిని చూ స్తూ నే వూహా ంద్ర భట్టు కు సిదభిప్రాయు ం కలిగింది. ఆయు న, అతణ్ణి గు రించిన వివరాలు అడిగి తెలు సి కుని, ''సిరే, నీవురాజధానికి వచ్చిన తర్వాత, రెండు రోజులు కాలయూపన చేయడానికి కారణం ఏవి టి?'' అని అడిగాఢు .

''ఆర్యా, ౕవి ంచాలి, అందు కు కారణం కొంత వివరంగా చెబుతాను. నేను ఆశించే పిదవి చాలా బాధ్యతాయుతమైనది. ఆ కారణంగా చాలా సివూ చారరాుకరించవలసి వచ్చింది. మన నగరంలో మొత్తం ఎనిమిది విద్యాలయాలున్నాయి. రాజ్యం మొత్తంలో గు రు కులాలనూ , విద్యాలయూ లనూ కలి పితే, వూ రు కు వి ంచవూవు న రాజ్యంలోని విద్యార్థు ల సింఖ్యకూ, సింస్థిలకూ పొంతన కుదరడం లేదు , గు రు వుల అభిరు చిని బట్టి విద్యనేర్పడం జరు గు తు న్నది. అందు చేత విద్యార్థు ల వు నస్తిత్వాన్ని బట్టీ, అర్హతలను బట్టీ అందరికీ అవకాశం కల్పించే సింస్థిలు

కావాలి. ఈ సమాచారసేకరణకు, నాకు రెండు రోజుల సమయం అవసరం అయింది,'' అన్నాడు ఇంద్రదత్తుడు.

విద్యాధికారి పదవీబాధ్యతలను, అంత బాగా ఊహించిన ఇంద్రదత్తుడి మీద అభిమానం కలిగింది, మహేంద్రభట్టుకు.

``ఈ పదవి నీకే లభిస్తుందని, ఎలా అనుకుంటున్నావు?'' అని అడిగాడు మహేంద్రభట్టు.

``పూనిన ఏ కార్యాన్నయినా సాధించి తీరాలన్నది నా నైజగుణం. అంతే కాక, ఆశ అనేది లేకపోతే, భవిష్యత్తు శూన్యం అవుతుంది,'' అన్నాడు ఇంద్రదత్తుడు.


ఆ సమాధానానికి తృప్తి చెందిన మహేంద్రభట్టు, ఇంద్రదత్తుణ్ణి, దుర్జయ, విక్రములతో పాటుగా పరీక్షించేందుకు పిలిచి, ``అతి వేగంగా పయనించేది మనస్సు గదా, సరే! ఆ తర్వాత రెండవస్థానంలో వుండేది ఏది?'' అని అడిగాడు.

``గాలి!'' అన్నాడు దుర్జయుడు.

``కాదు, అగ్ని!'' అన్నాడు విక్రముడు.

``నా ఉద్దేశంలో, మీ ప్రశ్నకు సమాధానం, వార్త! అది కేవలం కొన్ని నిమిషాలలోనే గాలి కన్నా, అగ్నికన్నా వేగంగా పయనిస్తుంది. ఎక్కడో మారుమూలనున్న మా గ్రామానికి, ఈ పోటీ గురించి మీరు ప్రకటించిన వార్త వెంటనే చేరిపోయిందంటే, వార్తయొక్క వేగం ఊహించవచ్చు!'' అన్నాడు ఇంద్రదత్తుడు.

``మరొక ప్రశ్న. మనిషిని కాల్చేది ఏది?'' అని ప్రశ్నించాడు మహేంద్రభట్టు. ``నిప్పు!'' అన్నాడు వెంటనే దుర్జయుడు.



''అవును, నిప్పు మనిషినే కాదు, దేనినైనా కాలు స్తుంది!'' అన్నాడు విక్రముడు.

''ఆర్యా! నిప్పును మించి కాల్చి బాధిం చేది అపనింద! నిప్పువల్ల మనిషిలో మార్పు రావచ్చు కానీ, అపనింద మనిషిని అంతర్గతంగా దగ్ధం చేస్తుంది,'' అన్నాడు ఇంద్రదత్తుడు.

''తదుపరి ప్రశ్న: మృత్యువును మన దగ్గరికి చేర్చేది?''

''అనారోగ్యం!'' అన్నాడు దుర్జయుడు.

''చింత!'' అన్నాడు విక్రముడు.

''ఆర్యా! అనారోగ్యం, చింత, ప మృత్యువు దగ్గరికి చేర్చేవే కానీ, ఆ రెంటికీ కూడా ముఖ్య కారణం క్రోధం! అది మనలోని వివేకాన్ని దూరం చేస్తుంది. అకారణ ద్వేషాన్ని పెంచు తుంది. అనేక ప్రకంపనలకు లోనైనశరీరాన్ని మృత్యువాతే లికగా కబళించగలదు,'' అన్నాడు ఇంద్రదత్తుడు.

ఈ సమాధానానికి సుధాంద్రభట్టు చిరు నవ్వు నవ్వి, ''ఇంద్రదత్తా! నువ్వు సమాధానం చెప్పిన తీరు బావుంది. అయితే, నీకే విద్యాధి కారి పదవి లభిస్తే, ఎలా నిర్వహిస్తావు?'' అని అడిగాడు.

''పెద్దల అభిప్రాయాలను మన్నిస్తాను. దేశంలో ఎందరో యువతీయువకులు, తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శించాలన్న తపనతో ఉన్నారు. అలాంటి వారికి అవకాశాలు కల్పిస్తు ఒక్కొక్కరూ ఒక్కొక్క విద్యాసంస్థగా మారి, విద్యాభ్యాస అవకాశాలు లేక నిర్లిప్తతకులోనై ఉన్నవారికి ఉత్సాహం కలిగించి, విద్యాబోధ చేయగలరు. నాకున్న విజ్ఞానాన్ని, తమ బోటి విజ్ఞుల అనుభవంతో విశితం చేసి, కాంచన పురి రాజ్యంలోని ప్రతి యువతినీ, యువ కుణ్ణీ అపర సరస్వతీ మూర్తిగా రూపొందిం చేందుకు శాయశక్తులా కృషి చేస్తాను. ఆ విశ్వాసం నాకున్నది!'' అన్నాడు ఇంద్ర దత్తుడు ఉత్సాహంగా.

ఆ తర్వాత, వారం గడవకుండానే, విద్యా ధికారి పదవికి ఇంద్రదత్తుడు తగినవాడని నిర్ణయించాడు సుధాంద్రభట్టు. ఆ యన నమ్మకం వమ్ము కాలేదు. విద్యాధికారిగా ఇంద్రదత్తుడు అత్యంత ప్రతిభాశాలి అని పించుకున్నాడు. ఆ విధంగా, రాజు చంద్ర సేనుడి పాలనలో కాంచనపురం విద్యార్థుల పాలిట కల్పవృక్షంగా చిరకాలం నిలిచింది.



విదేశ పూర్వ గాథలు (చీనా)

రాజుగారి ఔదార్యం!

ఈనాడు బీజింగ్ రాజధానిగా వున్న చైనాదేశం, ఈ ఉదంతం జరిగిన కాలంలో లేదు. అతి విశాలమైన ఆ భూ భాగం చిన్నచిన్న రాజ్యాలుగా విభజించబడి ఉండేది. అలాంటి చిన్న రాజ్యాలలో ముఖ్యమైనది చూ.

దాదాపు 2600 సంవత్సరాలకు పూర్వం చూ రాజ్యాన్ని జువాంగ్ అనే రాజు పరిపాలించేవాడు. ఆ కాలఘట్టంలో చిన్న చిన్న రాజ్యాలు తరచూ ఒకదానితో ఒకటి యుద్ధాలు చేసుకుంటూ ఉండేవి. అలా జరిగిన ఒక యుద్ధంలో పొరుగు రాజ్యం మీద జువాంగ్ రాజు విజయం సాధించాడు. ఆ సందర్భంగా యుద్ధంలో విజయానికి తోడ్పడిన సేనాధిపతులు, దళనాయకులు, మంత్రులు, అధికారుల గౌరవార్థం రాజు ఒక విందు ఏర్పాటు చేశాడు.



రాజభవన ప్రాంగణంలో అందమైన పందిళ్ళు వేశారు. వీనుల విందుగా సంగీత కళాకారులు సంగీత వాయిద్యాలను వాయిస్తుండగా, వేదిక మీద అందమైన నర్తకీమణులు నయనానందకరంగా నాట్యం చేయసాగారు. రకరకాల వంటలతో, పానీయాలతో అతిథులకు రుచికరమైన విందు భోజనాలు వడ్డించారు. ఆహ్వానితులందరూ పరమానందంతో విందు భోజనం చేస్తున్నారు. రాజు తన కుమార్తె యువరాణి జూను స్వయంగా వెళ్ళి, ప్రాంగణంలోని అతిథుల మీద పరిమళ ద్రవ్యాన్ని చిలకరించమని చెప్పడంతో అతిథుల ఆనందం అవధులు దాటింది. రాజ్యంలోనే అమిత అందాల రాశిగా యువరాణి పేరుగాంచింది. ఆమె స్వయంగా తమ వద్దకు రావడం, తమనెంతో ప్రత్యేకంగా గౌరవించినట్టు అతిథులు భావించి పొంగిపోయారు.

ఉన్నట్టుండి ప్రాంగణంలోకి బలంగా గాలి వీచడంతో, ఒక్కసారిగా దీపాలన్నీ ఆరిపోయాయి. చుట్టూ చీకటి అలుముకున్నది. చాందినీ వేయబడిన స్తంభాలు అటూ ఇటూ ఊగసాగాయి. ఒక్కసారిగా, సంగీతం, నాట్య ప్రదర్శన ఆగిపోయిందే తప్ప, అతిథుల మధ్య ఎలాంటి కలకలం చెలరేగలేదు. భటులు వచ్చి మళ్ళీ దీపాలు వెలిగించేంతవరకు అతిథులు కదలకుండా ఓర్పుతో అలాగే కూర్చున్నారు.

అయితే యువరాణి జూ మాత్రం సజల నయనాలతో తండ్రి వద్దకు పరిగెత్తి వచ్చి, "నాన్నా, ఘోరం జరిగిపోయింది. చీకటి కమ్ముకోగానే ఒక దళనాయకుడు నన్ను అతడికేసి లాక్కోబోయాడు. అయితే, నేను వెంటనే వాడి చేయిని విడిపించు



కుని ఇవతలికి వచ్చేశాను. అలా వచ్చేప్పుడు వాడి అంగీనుంచి, రిబ్బన్ను లాక్కొచ్చేశాను. దీపాలు వెలిగించమని ఆజ్ఞాపించండి. ఈ రిబ్బను సాయంతో దోషిని సులభంగా పట్టుకోవచ్చు,'' అన్నది చెవిలో రహస్యంగా.

రాజు కుమార్తెను, ఆప్యాయంగా మంచి మాటలతో ఓదార్చాడు. ఆ తరవాత ఆసనం నుంచి లేచి నిలబడి, ''ప్రియమైన అతిథులందరికీ ఒక సంగతి చెప్పదలచాను!'' అన్నాడు.

తన తండ్రి ఏం చెప్పనున్నాడో యువరాణి ఊహించుకోసాగింది. సమ్మతి లేకుండా యువరాణిని తాకడం భయంకరమైన నేరం. తక్షణ మరణశిక్షే దానికి తగిన దండన. ఆమెతో హద్దు మీరి ప్రవర్తించిన దళనాయకుడికి మరణశిక్ష తప్పదు!

''దళనాయకులారా! ఒక మాట,'' అంటూ రాజు మళ్ళీ ఇలా అన్నాడు: ''ఈ రోజు చాలా ప్రత్యేకమైన రోజు. ఈ రాత్రి చాలా ముఖ్యమైనది. భయంకరమైన యుద్ధం ముగిసి, ఇప్పుడు మనం శాంతి ఉత్సవం జరుపుకుంటున్నాం. దళనాయకుల అంగీ మీద ఉన్న రిబ్బన్లు, వారి సైనిక స్థాయిని తెలియజేసే చిహ్నాలు. అయితే మనం ఇప్పుడు ఇక్కడ శాంతి ప్రియులుగా కూర్చుని ఉన్నాం. మనకు శాంతిపట్లమున్న ప్రేమకు గుర్తుగా, మీరందరూ మీ మీ అంగీల మీద ఉన్న రిబ్బన్లను తొలగించాలని కోరుతున్నాను. వెంటనే తీసివేయండి.''

రాజుగారి సూచనకు అతిథులు హర్షాతిరేకంతో ఆమోదం తెలియజేస్తూ తమ రిబ్బన్లను తొలగించారు. భటులు దీపాలు వెలిగించసాగారు. మళ్ళీ యథాప్రకారం సంగీతం, నాట్య ప్రదర్శన ఆరంభమయ్యాయి. అర్ధరాత్రి వరకు విందులు వినోదాలు కొనసాగాయి.

అతిథులందరూ వెళ్ళిపోయాక రాజు కుమార్తెతో, ''బిడ్డా, నీ బాధను నేను అర్థం చేసుకోగలను. నీ పట్ల అగౌరవం కనబరచిన దళనాయకుడు కొద్దిగా తాగిన మత్తులో ఉండి ఉంటాడు. అయినా, మన రాజ్య రక్షణకోసం ధైర్యంగా పోరాడిన వారి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం అది. ఒక్కసారి అతడి అపరాధం బట్టబయలైతే, అతన్ని శిక్షించక తప్పదు. అప్పుడు విందు కార్యక్రమం ఎలా మారిపోయి ఉండేదో ఊహించి చూడు. అంతటా బాధ, విచారం అలుముకుని ఉండేవి. తమ సహచరుడొకడు మరణశిక్ష పొందడం ఇతర దళనాయకులకు మధురస్మృతి కాజాలదు కదా. పైగా, ఆ దళనాయకుడి చర్యకు అసలు ఉద్దేశం ఏమిటో మనకు ఇతమిత్థంగా తెలియదు. ఆ సమయంలో అతన్ని పట్టుకుని, ఆరాతీయడం అంటే అప్పటి ఉత్సవ వాతావరణాన్ని పాడు చేయడమే అవుతుంది. కాబట్టి దాన్ని క్షమాహృదయంతో క్షమించి, ప్రశాంతంగా ఉండు,'' అన్నాడు ఓదార్పుగా.

ఒక సంవత్సరం గడిచింది. పొరుగున ఉన్న శత్రు రాజ్యసేనలు హఠాత్తుగా చూ మీద దండెత్తి వచ్చాయి. జువాంగ్ రాజు స్వయంగా నాయకత్వం వహించి సేనలను శత్రువుల మీదికి నడిపించాడు. ఘోర యుద్ధం జరిగింది. అనుకోని విధంగా జువాంగ్ యుద్ధభూమిలో శత్రుసేనల మధ్య ఒంటరిగా చిక్కుకున్నాడు. ఎంత పోరాడినా అక్కడినుంచి తప్పించుకోలేక పోయాడు. శత్రు దళనాయకులు చుట్టుముట్టారు. ఆయన శత్రు సైనికుడి చేతిలో బలికానున్న సమయంలో, మెరుపులా ఒక వీరుడు శత్రువలయంలోకి దూకి, రాజును తెగటార్చడానికి కత్తి దూసిన వాడి తలను తెగనరికాడు. దాంతో యుద్ధం మలుపు తిరిగింది. శత్రుసేనలు వెను దిరిగాయి. జువాంగ్ రాజు విజయం సాధించాడు.


మరునాడు సభ జరిగింది. సమయానికి వచ్చి తన ప్రాణాలను కాపాడిన దళనాయకుడితో రాజు, "నీ ధైర్యం అనుపమానం. నీ సాయం మరువరానిది. నిన్ను ఘనంగా సన్మానించాలి," అన్నాడు పరమానందంతో.

"ప్రభూ, అది ఇప్పుడు అవసరం లేదు. ఒక్క సంవత్సరం క్రితమే మీరు నాకు ప్రాణభిక్ష పెట్టి ఘనంగా సన్మానించారు కదా!" అన్నాడు దళనాయకుడు వినయంగా.

"ఏమిటి, నువ్వంటున్నది?" అని అడిగాడు రాజు ఆశ్చర్యంగా.

ఆనాడు విందు సమయంలో యువరాణికి బాధ కలిగించినవాడు తానేనన్న విషయం దళనాయకుడు బయటపెట్టాడు. అయితే, అది ఉద్దేశపూర్వకంగా చేయలేదనీ – భయంకరమైన గాలి తాకిడికి యువరాణికి వెనకవున్న స్తంభం ఆమె మీద పడబోవడంతో, దాన్నుంచి రక్షించే ప్రయత్నంలో ఆమె చేయి పట్టి ఇవతలికి లాగవలసి వచ్చిందనీ చెప్పాడు. తన చర్యను గురించి ఆలోచించే సావకాశం కూడా లేదనీ వివరించాడు. రాజే గనక అతన్ని శిక్షించాలని నిర్ణయించి ఉంటే, అసలు సంగతి వివరించే అవకాశం కూడా ఉండేది కాదు. రిబ్బను ద్వారా తనను పట్టుకోవాలని యువరాణి భావించి ఉండవచ్చు. అయితే, ఉదార హృదయుడైన రాజు, దళనాయకులందరినీ రిబ్బన్లు తొలగించమని ఆదేశించాడు. అది ఆయన గొప్పతనం. ఆనాడు తనను క్షమించిన రాజుగారిపట్ల గల కృతజ్ఞతా భావంతోనే, దళనాయకుడు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా యుద్ధభూమిలో రాజును కాపాడాడు!

రాజు దళనాయకుణ్ణి ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు. ఈ సంగతి విన్న యువరాణి కళ్ళనుంచి కృతజ్ఞతాభావంతో రెండు కన్నీటిబొట్లు రాలాయి. ఒకటి తన తండ్రి దళనాయకుణ్ణి క్షమించి వదిలినందుకు. రెండవది దళనాయకుడు తన తండ్రి ప్రాణాలను రక్షించినందుకు! – (ఎం.డి)





తల్లిఋణం

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పాలించే కాలంలో, బోధిసత్వుడు ఒక అందాల గిత్తగా పుట్టాడు. ఆ గిత్త నల్లని నిగనిగలాడే రంగుతో, చూడచక్కగా ఉండేది. దాని అందం, గాంభీర్యం చూసి, దాని యజమానులతో పాటు ఇతరులు కూడా ఎంతో మురిసిపోయేవారు.

ఆ గిత్తను పెంచే యజమానులు ఒక పేదరాశిపెద్దమ్మ ఇంటి భాగంలో కాపురం ఉంటూ వచ్చారు. కొన్నాళ్ళ తరవాత వాళ్ళు, ఆ ఊరు వదిలి పోవలసివచ్చింది. వాళ్ళు పేదరాసి పెద్దమ్మకు ఇంటి అద్దెకింద, ఆ నల్ల గిత్తను ఇచ్చేశారు.

పెద్దమ్మకు నా అన్నవాళ్ళెవరూ లేరు. ఆమె ఆ నల్లగిత్తనే బిడ్డలా చూసుకుంటూ రాసాగింది.

బియ్యమో కడుగూ, గంజినీళ్ళూ కలిపి, అందులో తౌడు వేసి ఉంచి కుడితి తయారు చేసి, పెద్దమ్మ నల్లగిత్త చేత తాగించేది. రోజూ కాలవకు తీసుకుపోయి మెత్తని గడ్డిపరకలతో దాని ఒళ్ళంతా తోమి, శుభ్రంగా కడిగేది. ఇంత ముద్దుగా పెంచుకుంటున్న ఆ గిత్తను పెద్దమ్మ ఏనాడూ కట్టుకొయ్యకు కట్టివేసి ఎరగదు.

నల్లగిత్త ఎదుగుతున్న కొద్దీ, దానికి చిట్టి కొమ్ములు మొలుచుకు వచ్చినై అది తోడి పశువులతో ఊరంతా స్వేచ్ఛగా తిరిగేది. పిల్లలూ దానిమీద ఎక్కి స్వారీ చేసువాళ్ళు. దాని గంగడోలు దువ్వి దానితో ఎన్నో ఆటలు ఆడేవారు.

ఒకరోజున నల్లగిత్త తనలో ఇలా అనుకున్నది: "నన్ను పెంచే పెద్దమ్మ కడుపేద రాలు. నా కోసం ఎంతో శ్రమ పడుతున్నది. నేనామెకు కొంత ధనం సంపాయించి పెట్ట గలిగితే, ఆమె శ్రమ చాలావరకు తగ్గించిన వాడినవుతాను!"

ఇటువంటి ఆలోచన కలగగానే, అది ధనం సంపాయించే మార్గాలకోసం వెదక

సాగింది. ఆ స్థితిలో ఒక రోజున, ఐదు వందల బండ్లపైన ధాన్యం వేసుకుని వర్తకుడొకడు, ఆ ఊరు కోసి బయలుదేరాడు. బళ్ళన్నీ మామూలు బాటలో ఎలాంటి చిక్కులూ లేకుండా కదిలినై. కాని, ఒకచోట అవి చిన్న ఏరు దాటవలసి వచ్చింది. ఆ ప్రాంతమంతా ఇసుకమయం.


ఆ ఇసుకలో బళ్ళవాళ్ళు ఎంత ప్రయత్నించినా ఎడ్లు బండ్లను లాగలేక పోయినై. ఆ కారణంగా అన్ని బళ్ళూ ఏటిపక్కన ఆగి పోవలసి వచ్చింది. ఊరి నుంచి ఎడ్లను తెప్పించుకుని, బళ్ళను లాగించాలని చూశారు. కాని, ఆ ప్రయత్నం ఫలించలేదు.

ఆ సమయంలో బోధిసత్వుడైన నల్ల గిత్త, ఏటికి ఆవలిగట్టున మరికొన్ని పశువులతో కలిసి మేత మేస్తున్నది. ఆ పశువులలో తన అవసరానికి పనికి వచ్చే ఎద్దులేమైనా ఉన్నవేమో అని చూసేందుకు, వర్తకుడు తన మనుషులతో అక్కడికి వచ్చాడు.

ఆ వర్తకుడి దృష్టిని బలంగా, చలాకీగా ఉన్న నల్లగిత్త ఆకర్షించింది. "ఈ నల్లగిత్త చాలా అసామాన్యంగా కనిపిస్తున్నది. దీని సాయంతో నా బండ్లను సులువుగా ఏరు దాటించవచ్చు," అనుకున్నాడు వర్తకుడు.

వర్తకుడు, అక్కడ ఉన్న పశువుల కాపరి కుర్రవాళ్ళను పిలిచి, "ఒరే, ఈ నల్లగిత్త ఎవరిది? దీన్ని కొంచెం సేపు ఎరువిస్తారా? బళ్ళను ఏరు దాటించాలి. కోరిన ధనం ఇస్తాను," అన్నాడు.

"గిత్తను తోలుకుపోయి మీ బళ్ళు లాగించుకోండి. దీనికి యజమాని అంటూ



ఎవరూ లేరు. అలా ఇష్టం వచ్చిన చోటు నల్లా తిరుగుతూ ఉంటుంది," అన్నారు పశువుల కాపరి కుర్రవాళ్ళు.

వర్తకుడు గిత్తమెడకు తాడు కట్టించి దాన్ని అక్కడినుంచి లాక్కుపోవాలని చూశాడు. కాని, నల్లగిత్త ఒక అంగుళమైనా కదలలేదు. దాన్ని ఈడ్చుకు పోవడం వర్తకుడి మనుషుల వల్ల కాలేదు.

వర్తకుడు కొంచెం సేపు ఆలోచించి, బహుశా ఈ గిత్త తన కష్టానికి ప్రతిఫలం ఆశిస్తూండాలి, అనుకుని, నల్లగిత్తతో, "నీ రూపురేఖలు చూస్తుంటే, వృషభరాజులా ఉన్నావు. దయతలచి నా ఐదు వందల బళ్ళనూ ఏరు దాటించు. నీ కష్టం ఉంచుకోను. బండి ఒక్కింటికి రెండేసి వరహాల చొప్పున వెయ్యి వరహాలు నీకు బహుమానంగా ఇచ్చుకుంటాను," అన్నాడు.

వర్తకుడు ఇలా అనగానే నల్లగిత్త కదిలి, ఏటి ఒడ్డున ఉన్న బళ్ళ దగ్గరకు పోయి నిలబడింది. వర్తకుల మనుషులు దానిని ఒక బండికి కట్టారు. గిత్త సునాయాసంగా బండిని అవతలి గట్టుకు లాక్కుపోయింది. ఇలా ఐదు వందల బళ్ళనూ అది కొద్దిసేపట్లో అవతలిగట్టుకు చేర్చింది.

తనపని తీరగానే వర్తకుడు ఒక పొడవాటి పట్టీలోపల ఐదు వందల వరహాలు పెట్టి, ఆ పట్టీని నల్లగిత్త మెడకు కట్టాడు. వర్తకుడు మోసం గ్రహించిన బోధిసత్వుడు, "ఈ వర్తకుడికి దుర్బుద్ధి పుట్టింది. మాట తప్పాడు!" అనుకుని ఏటిగట్టున తాను మొట్టమొదట చేర్చిన బండికి అడ్డంగా నిలబడి, అటకాయించాడు.


దానితో వర్తకుడికి, నల్లగిత్త మామూలు పశువు కాదనీ, మహత్తు గలదనీ అర్థమైంది. అతను మరొక ఐదు వందల వరహాలు ఇంకొక పట్టీలో పెట్టి, దానిని గిత్తమెడకు బిగిస్తూ, "అయ్యా, నన్ను క్షమించు. నేను వాగ్దానం చేసినవెయ్యి వరహాలూ నీ మెడకు కట్టాను. ఇక, నా బండ్లు గ్రామానికి పోయేందుకు దారి వదులు," అన్నాడు.

గిత్త అక్కడినుంచి బయలుదేరి, సరాసరి తనను ఇంతకాలంగా సాకుతూన్న పెద్దమ్మ దగ్గరకు పోయింది. ఐదు వందల బండ్లను ఏటి ఇసుకలో లాగిన కారణంగా ఆ శ్రమలో అది బాగా అలిసిపోయి ఉన్నది. అది గమనించిన పెద్దమ్మ దాని శరీరాన్ని గుడ్డతో తుడుస్తూ, మెడ దువ్వుతున్నంతలో ఆమెకు మెడకు కట్టివున్న పట్టీలు కనిపించినై.

వాటిని ఊడదీసి చూడగా పెద్దమ్మకు వరహాలు కంటబడినై. ఆమె ఆశ్చర్య పోతున్నంతలో గొల్లకాపరి కుర్రవాళ్ళు అక్కడికి వచ్చి, జరిగింది చెప్పారు.

పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుని, గిత్త తల నిమురుతూ, "తండ్రీ, నా కోసం ఎంత శ్రమ పడ్డావు! ఈ డబ్బంతా నేనేం చేసుకుంటాను?" అని, అప్పటికప్పుడు దాని ఒంటి నొప్పులు పోయేందుకు నూనె రాసి, వేడినీళ్ళతో కడిగింది.

ఈ విధంగా బోధిసత్వుడు తననెంతో ప్రేమగా పెంచిన తల్లి ఋణం తీర్చిన కొంత కాలానికి, సంతోషంగా నల్లగిత్త అవతారం చాలించాడు.





విష్ణు కథ

పడిపొర్లు న జవు దగ్ని వు రణించినట్లే ఉండి పొయ్యూ ధు . రేణు కాదేవి భర్తవ్వి ద పిడి ఏధు స్తున్నది. అప్పుడే అరణ్యాల న్న ండి పిరశు రావు ధు ఆశ్రవూ నికి వచ్చాధు . జరిగింది తెలు స్తి కొని పిరశు మణ్ణు ఎత్తి ఝు శిపీస్తూ, వూ హిష్మతీ నగరానికి పరుగెత్తాడు.


అంతలో భ గు వు హిర్షి ఎక్కణ్ణించో వస్తూ జవు దగ్ని ఆశ్రవు ం చేరాధు . రేణు కన్ర ఓదార్చి, జవు దగ్నిలోంచి పొతు న్న ప్రాణాన్ని తన యోగశక్తితో నిలబెట్టి బ్రతికించాధు .

అక్కడ వూ హిష్మతీనగరానికి తోలు కు పొర్లు న ధేన్ర మణ్ణు కోరిన వాటిని ఆశ్రవు ంలో ఇచ్చినట్లు గా రాజధానిలో ఇవ్వలేదని సైని కులు కొధు తు న్నారు . సిరిగా ఆసివు యూ నికి పరశురాముడు ప్రళయరుద్రుడై వచ్చాడు. సైనికులు పారిపొయ్యూ రు . ఆమణ్ణు పిరశు రాముడు దువ్వి ఆశ్రమానికి వెళ్ళు అన్న ట్ను గా తట్టాధు . ధేన్ర వూఉరకలు వేస్తూ వెళ్ళింది.

"ఓ రాజాధవూ ! సంరక్షకుడై ఉండవల సీన రాజు దుర్మార్గుడైనప్పుధు శి ంచక తప్పధు . వే డదిగ ఇవతలికి రా!" అని పిరశు రావు ధు రాజప్రాసాదం వు ంధు కేకవేశాధు .

కార్తవీర్య ్యధు మొదట పిరశు రావు ణ్ణి సాధారణ వు నికువూ ర్ర డన్ర కున్నాధు గాని, అతని ధాటి తెలిశాక వెయ్యి చేతులతో ఎధు ర్కొన్నాధు .

కార్తవీర్యార్జునుడు ప్రయోగించిన అస్త్రా లన్ర , శస్త్రాలన్ర పిరశు రావు ధు గొడ్డలితో తు త్తునియ లు చేశాడు. అతని వెయ్యి చేతు లను చెట్టుకొమ్మలు నరికి నట్టుగా తెగ్గొట్టాడు. కార్తవీర్య ్యధు వొ ండి బోదెగా కూలిపొ యూ ధు . అప్పుధు అతనికి తాన్ర శాపిహశంతో పిట్టిన చ క్రమిణ్ణు ప్తి డనని గు ర్తుకొచ్చింది.



పరశురాముడు విష్ణువే అని తెలిసి మనస్సులోనే దండం పెట్టి దేహం చాలించి వెళ్ళి సుదర్శన చక్రంలో లీనమయ్యాడు.

పరశురాముడు ఇంటికివచ్చి తన తండ్రి మౌనంగా ఉండడం చూసి తాను చేసినది చెప్పాడు. జమదగ్ని, ''నాయనా! నువ్వు చేసినది మునులమైన మనకు తగని పని. అందుకు పరిహారంగా నువ్వు తపస్సు చేయాలి!'' అన్నాడు.

పరశురాముడు, ''తండ్రీ! రాజు అధర్మపరుడైనప్పుడు శిక్షించవలసిన అర్హత అందరికీ ఉంది! నీ ఆనతి గనుక నేను తపస్సు చేస్తాను. కాని, ప్రాయశ్చిత్తంగా కాదు,'' అని చెప్పి అరణ్యానికి పోయి తపస్సులో నిమగ్నుడయ్యాడు.

కార్తవీర్యుడి వెయ్యిమంది కుమారులు హైహయ క్షత్రియులందర్నీ కూడగట్టుకొని జమదగ్ని ఆశ్రమం మీదకు విరుచుకుపడ్డారు. అప్పుడు జమదగ్ని నిశ్చలంగా తపస్సమాధిలో ఉన్నాడు. రేణుకాదేవి, ''రామా! రా!'' అంటూ ఎలుగెత్తి ఇరవై ఒక్కసార్లు పిలిచింది.

హైహయులు జమదగ్ని తలను నరికేశారు. రేణుక ఇరవై ఒక్కసార్లు గుండెలు బాదుకొంటూ భర్త మొండెం మీద పడి విలవిలా విలపించి సొమ్మసిల్లింది. జమదగ్ని తల దొర్లుకుంటూ దూరంగా పోయి రాళ్ళ మధ్య చిక్కుకుంది. రాజపుత్రులు ఆశ్రమాన్ని తగలబెట్టారు. ఆ మంటల్లో రేణుక, భర్త కళేబరంతో కలిసి కాలిపోయింది.

అరణ్యంలో తపస్సు చేస్తున్న పరశురాముడికి ధ్యానభంగం అయింది. తల్లి పిలుపు ఇరవై ఒక్కసార్లు చెవుల్లో మర్మరంగా వినిపించింది. మనస్సు కీడు శంకించింది. అక్కడి నుంచి ఒక్క అంగలో ఆశ్రమం చేరుకున్నాడు.

ఆశ్రమం తగలబడుతున్నది. తల్లీ, తండ్రీ మసి అయ్యారు. హైహయ సైనికులు ఆశ్రమవాసులనీ, వారించ వచ్చిన పరిసర జానపద జనులనీ అమానుషంగా చిత్రవధ చేస్తున్నారు.

పరశువును ప్రసాదించిన శివుణ్ణి స్మరించి, పరశురాముడు గొడ్డలిని తీసి జ్వాలలాగ లేచాడు. ముళ్ళపొదల్ని నరికినట్లుగా అందిన వారినందర్నీ హతమార్చాడు.

రాళ్ళమధ్య పడి ఉన్న జమదగ్ని తలను తీసి రొమ్ముకు అదుముకొని, ''తండ్రీ! కన్నీరు కూడా రాకుండా నా గుండె జ్వలించి పోతున్నది. క్షత్రియుల రక్తంతో నీకు తర్పణం


చేస్తాను . నీ తలను ఆ రక్తపుమడు గు ల్లో ముంచి అంత్యక్రియ లు చేస్తాను !'' అని అంటూ పరశు రాము డు ఉన్నత శిలాగ్రం మీ దను ఎక్కి పరశు వును ఎత్తి, ''ఈ గొడ్డలితో భూ మ్మీద రాజన్నవాడు లేకుండా నరు కు తాను !'' అని ఇరవై ఒక్కసార్లు గర్జిస్తూ ప్రతిజ్ఞ చేశాడు . దిక్కులు ప్రతిధ్వనించాయి . అతని భీషణ ప్రతిజ్ఞ విని బ్రహ్మ, మ హర్షు లు వచ్చి శాంత వచనాలు పలికారు .

భ గు మ హర్షి, ''నాయ నా! దు ర్మార్గుల్ని ఆ భగవంతు డే శి క్షిస్తాడు . సాధు సజ్జను ల్ని ర క్షిస్తాడు ! న మ్మ శాంతించు !'' అన్నాడు .

పరశు రాము డు , ''ఆ భగవంతు డు ఆకా శంను ంచి ఊడిపడడు ; మ నిషిగా పుట్టి మ ను షు ల మ ధ్యే ఉంటాడు . అలాంటి వాడినే నేను అని పితామహు లు గ్రహించాలి. శాంతవచనాలతో నాకు పనిలేదు !'' అంటూ అదే పరు గు న హిమాలయానికి వెళ్ళి శివుణ్ణి గూ ర్చి తపస్సు చేశాడు .

శివుడు ప్రసన్నుడై పరశురాముణ్ణి శాంత పరచబోయా డు . పరశు రాము డు , ''శివుడి ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు గదా! లయ మూర్తి వైన నీకు చెప్పవలసింది లేదు. నా ప్రతిజ్ఞ నెరవేర్చడానికి కావలసిన బలాన్నిఇమ్మా!'' అన్నాడు .

శివుడు అతనికి అన్ని అస్త్రాలను ఇచ్చి ప్రత్యేకమైన దివ్యాస్త్రాన్ని ఇస్తూ, ''ఇది భార్గవా స్త్రంగా పేరు న నిలు స్తుంది! నీవుకారణ జన్ముడివైన అవతార మూర్తివి! వెళ్ళు, నీకు అడ్డు లేదు !'' అని ఆమో దంతో ఆశీర్వ దించాడు .



పరశు రాము డు గోలోకంలో విష్ణుమూర్తి రూ పంగా ఉండే కృష్ణుణ్ణి ధ్యానించి, కృష్ణ కవచాన్ని పొందాడు . కృష్ణుడు అతనికి తన అంశను గొప్ప ధను స్సుతో కలిపి ప్రసాదించి, రామా వతారంలో తిరిగి తీసు కుంటానని చెప్పాడు.

పరశు రాము డు క్షత్రియు లపై విజ ంభిం చాడు . రాజుల దు ష్పరిపాలనలో అగచాట్ల పడు తు న్న జనానీకం అతని అండ చేరారు . కార్తవీర్యుడి కుమా ళ్ళతో సహా హైహయు లందరూ నగరం విడిచి పారిపోయా రు . పరశు రాము డు ఆగ్నేయా స్త్రాన్ని నగరంపై వేశాడు . పరశు రాము ప్రతిగా మాహిష్మతీ రాజధాని ఇరవై ఒక్క రోజులపాటు జ్వాలల్లో నామరూపాల్లేకుండా దగ్ధమైపోయింది.

కార్తవీర్యుడి వెయ్యిమంది కుమారుల్నూ, హైహయ వంశ క్షత్రియు లూ , దేశ దేశాల


రాజులందర్నా కూడగట్టుకొని పిరశు రావు ణ్ణి ఎదు ర్కొన్నార్ర . బలిపిశు మృన్ని నరికినట్లు గా పిరశు రావు డు అందర్నీ తెగటార్చి, వాళ్ళ రక్తాన్ని ఐదు వు డు గు ల నిండా నింపీ, జవు దగ్గి తలన్త వాటిలో వు ంచి, వు ంచి పీత త ర్పణం చేశాక శాంతించి అగ్ని సింస్కారం జరిపాడు .

శవు ంత పించకం అనబడే ఆ అల్లు ధు రక్తమీళ్ళు డు గు ల ప్రిదేశవు తర్వాతి కాలంలో కురుక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. మరొకసారి బలికోరింది. వు హాభారత సింగ్రావు ంలో అక్కడే రక్తం వరదలై పారింది.

పిరశు రావు డు యు జ్ఞం చేసి శు చి చేసు కొని తండ్రికి ఉత్తరక్రియు లు జరిపాడు . తర వాత ´త్రియు సింహారానికి బయు లు దేరాడు . వెతికి, వెతికి ´త్రియు ల్ని గండ్రగొడ్డలికి ఆహు తి చేశాడు . ´త్రియు వు తలు వంశాంకు రాలైన పిల్లల్ని బ్రాహ్మణు ల ఇళ్ళల్లో దాచార్ర . తావు కూడా బ్రాహ్మణ కాంతలు గా వేషాలు వూ ర్చుకొని, పిసివాళ్ళను బ్రాహ్మణ బాల లు గా చేసి తలదాచు కొన్నార్ర .

ఆ విధంగా పరశురాముడు ఇరవైఒక్క సార్లు దేశాలు గాలించి ´త్రియు లని పించు కొనేవార్ర కనిపించకుండా దండయూ త్రలు చేశాడు . అతని ప్రితిజ్ఞ తీరింది. ´త్రియు సంహారం చేశాక తన ఆధీనమైన భూమి నంతటినీ కశ్యపుడికి దానంచేసి, వెళ్ళి దక్షిణ సివు ద్రంలో ఉన్న వూ హేంద్ర పిర్వతం వీ ద తపిస్సులో నివు గ్నుడయ్యా డు .

బ్రాహ్మణు ల ఇళ్ళల్లో, వు నుల ఆశ్ర మాల్లో పెరిగి పెద్దవారైన ´త్రియు కువూ ర్ర లందరికీ కశ్యపి ప్రిజాపితి పిరశు రావు డిచ్చిన





రాజ్యాల భూ వు ల్ని పంచి ఇచ్చాడు. రాజ్యాలు ఏర్పడ్డాయి. రాజ వంశాలు తలలెత్తాయి. అటు వంటి రాజవంశాల్లో ఇక్ష్వాకు సంతతికి చెందిన రఘు వు హారాజు గొప్ప కీర్తిగాంచి, రఘు వంశానికి వ్యూ లపురు షు డయ్యా డు.

రఘు వంశంలో విష్ణు మూదశరథవు హారాజు పెద్ద కువూ రు డు గా రావూ వతారం ఎత్తి, ఆదర్శ వూ నవత్వాన్ని ఆచరణలో చూ పిం చాడు. రాక్షసి సంహారం చేశాడు. రావు రాజ్యంగా ఖ్యాతి పొందేలాగ రాజ్య పాలన చేశాడు. రాజుగా ప్రజాభివు తాన్ని బట్టి ఎలాంటి త్యాగాన్నైనా చేయు క తప్పదని నిరూ పించాడు.

''దశావతారాల్లో ఏడవది అయి న రావూ వతారం వాల్మీకివు హర్షి రచనలో రావూ యు ణ వు హాకావ్యంగా విశేషవ్యాప్తి పొందింది,'' అని చెప్పి పూ తవు హర్షి రావు కథను ప్రారం భించాడు.

హిరణ్యకశిపుడూ, హిరణ్యాక్షుడూ, విష్ణు వుుచేత హతు లై రెండో రాక్షసి జన్మగా రావ ణు డూ, కుంభకర్ణు డు గా పుట్టి అడ్డూ అదుపు లేకుండా, లోకభయు ంకరు లైవిజ ృంభించారు.

రావణాసు రు డు గొప్ప తపస్సు చేసి బ్రహ్మవలన దేవ, యక్ష, గంధర్వాదు లెవ్వరి చేతా హానిలేని వరాన్ని పొందాడు.

వూ నవవూ త్రు లు తన్నేం చేయు గలరనే నిర్లక్ష్యంతో నరు లను కలపలేదు.

కుంభకర్ణు డు పర్వతాకారు డు. తపస్సు చేసి ఆరు నెలలు నిద్ర, ఆరు నెలలు జాగ తిగా వరం పొంది, వు ను షు ల్ని చంపి తింటూ ఉండేవాడు.

రావణు డు, కుబేరు డి పుష్పక విమూ నాన్ని లాక్కొని అతణ్ణి లంకను ంచి వెళ్ళగొట్టి, లంకానగరాన్ని స్వాధీనం చేసు కొని లంకే శ్వరుడై రాక్షసులైన వారినందర్నీ కూడగట్టు కుని, లోకాలు జయి ంచి వీర విహారం చేశాడు.

రావణుడు పదితలలవాడు. కైలాసం వెళ్ళి వు తి వు ంచిన అహంకారంతో నందీశ్వరు డి వు ఖాన్ని కోతివు ఖవు ని వెక్కిరించి, కోతు లవల్లనే లంకకు వు ప్పు వాటిల్ను తు ందని నందీశ్వరు డి శాపం పొందాడు.

ఇరవైభు జాల తీటతీరేలాగ కైలాసాన్ని ఎత్తి, శివుడు కాలి బొటనవ్రేలితో నొక్కి సరికి పర్వతం కింద నలిగి పెద్ద పేట్టున ఆర్తారావం చేసి రావణు డు అనిపించు కున్నాడు. అంతకు వు ందు దశకంఠు డని పేరు వబడు తూ ండే వాడు.

రావణుడు ఒక్కొక్క తలను ఖండించుకొని శివుణ్ణి అనేక విధాలుగా స్తోత్రగానాలు చేసి, శివుడి అపార అనుగ్రహం పొందగలిగాడు.

రావణుడు ఎంత గొప్ప శివభక్తుడో, అంత దురహంకారి, ఎంతటి పరాక్రమవంతుడో అంత దుర్మార్గుడు. పరస్త్రీలను అపహరించుకు రావడం సాటిలేని ఘనత, ఎదురులేని వీరత్వంగా భావించి స్త్రీలను చెరపట్టడం అతనికొక పరిపాటి అయింది.

ఇష్టపడని కాంతను బలాత్కరించితే పది తలలు వెయ్యిచెక్కలౌతాయని శాపం కూడా సంపాదించుకున్నాడు.

రావణాసురుడి భార్య మండోదరి మయుని కూతురు. భర్త హితమాకోరి తరచూ హితమా చెబుతూండేది. అతని సవతి తమ్ముడు విభీషణుడు ఉత్తముడు. అవకాశం వచ్చినప్పుడల్లా రావణుడికి మంచి చెబుతూండేవాడు. కాని, రావణుడు ఒకరు చెబితే వినేలాంటి వాడు కాదు.

వింధ్యపర్వతానికి దక్షిణాన ఉన్న భూభాగమూ, సముద్రమూ, ద్వీపాలూ రావణ రాజ్యంగా, లంకా మహాసామ్రాజ్యంగా రాక్షససమూహాలు స్థావరంగా చేసుకొని, నరభక్షకులై ఆర్యావర్తంలో యజ్ఞయాగాదులు జరక్కుండా ధ్వంసం చేస్తూ, ఋషులను చిత్రహింసలు పెట్టి వినోదిస్తూ, ఊళ్ళూ ఆశ్రమాలూ తగలబెడుతూ చెలరేగుతూండేవారు.

కుశధ్వజుడు అనే రాజర్షి వేదం చదువుతూండగా పుట్టిన వేదవతి అనే కన్య విష్ణుమూర్తి భర్తగా కోరుతూ తపస్సు చేస్తూండగా రావణుడామెతో విష్ణుమూర్తికంటే తానే అధికుడననీ, తనతో వచ్చేయమనీ ఆమె కొప్పు పట్టుకొన్నాడు.

వేదవతి, "దురాత్మా! నీ మాతాకిన శరీరం ఇప్పుడే విడుస్తున్నాను. నీ లంకలోనే నా అంతట నేను పుట్టి నీ సర్వనాశనానికే కారణం ఔతాను! విష్ణువే నన్ను వరిస్తాడు!" అని చెప్పి తపశ్శక్తితో యోగాగ్ని రగుల్చుకొని అక్షణమే దగ్ధమైపోయింది.

రాక్షస నిర్మూలనం చేసి లోకకల్యాణం చేకూర్చడం కోసం విష్ణుమూర్తి లోకంలో అవతరించవలసిన తరుణం వచ్చింది. విష్ణుమూర్తి సమ్మతిగా, దేవతలు అసంఖ్యాకులైన వానరులుగా జన్మించారు.



వివిధ దేశాల కథలు:

అమెరికా రెడ్ఇండియన్ కథ

రంగు రంగుల మనుషులు



ప్రపంచ సృష్టి జరిగిన తొలిరోజులలో భూమి మీద కొండలూ, లోయలూ, నదులూ, సముద్రాలూ మాత్రమే ఉండేవి. ఒక్క మనిషి గాని, స్త్రీగాని లేరు. అప్పటికి మానవ సృష్టి జరగలేదు.

ఒకనాటి ఉషోదయ సమయంలో సంతోషంగా నిద్ర నుంచి లేచిన మానీటూ దేవుడు, భూమికేసి చూసి మనుషులను సృష్టించవలసిన సమయం ఆసన్నమైందనుకున్నాడు. నదీ తీరం నుంచి గుప్పెడు బంకమన్ను తెచ్చి, తనకు నచ్చిన రీతిలో జాగ్రత్తగా ఒక అందమైన మనిషి బొమ్మను తయారు చేశాడు. మన్ను గట్టిపడి అది దృఢంగా మారడానికి ఇక చేయవలసిందల్లా, దానిని కాల్చడం ఒక్కటే మిగిలింది. దేవుడు మట్టి బొమ్మను పొయ్యిపై మూసి, పుల్లలతో నిప్పు రాజేలా చేశాడు.

ఆ తరవాత, ఎండ తీవ్రంగా ఉండడం వల్ల, విశ్రాంతి తీసుకోవడానికి దాపులనున్న ఒక చెట్టునీడలో కూర్చున్నాడు. కొంతసేపటికి కునుకు పట్టడంతో, అలాగే నిద్రలోకి జారుకుని చాలాసేపు నిద్రపోయాడు. ఏదో మాడుతున్న వాసన రావడంతో ఉలిక్కిపడి లేచాడు. పొయ్యిపైకాలుతున్న మట్టిబొమ్మ జ్ఞాపకం వచ్చింది. ఒక్క గెంతున వెళ్ళి, పొయ్యిని తెరిచి చూశాడు. మనిషి బొమ్మ బాగా మాడిపోయి బొగ్గులా నల్లగా మారింది.

దానిని చూసిన మానీటూ, "ఫరవాలేదు," అనుకుంటూ, "ఇది నల్లజాతి ప్రజలకు మూలమవుతుంది," అని బొమ్మను భూమి మీదికి వదిలాడు.

మరురోజు మానీటూ మరొక మట్టి బొమ్మను తయారు చేశాడు. ఈసారి దానిని కాల్చడానికి అత్యంత జాగ్రత్తను తీసుకున్నాడు. దానిని ఎక్కువసేపు కాల్చితే మాడిపోయి మళ్ళీ నల్లగా అయిపోతుందేమో అన్న అనుమానం కొద్దీ, తొందరపడి ముందుగానే పొయ్యిమీది నుంచి

తీసేశాడు. దాంతో బొమ్మ కాలీ కాలకుండా పేలవంగా తెల్లగా తయారయింది. "ఫరవాలేదు. ఇది శ్వేతజాతి ప్రజలకు మూలమవుతుంది," అనుకుంటూ మానీటూ ఆ బొమ్మను భూమి మీదికి వదిలాడు.

మూడవరోజు మానీటూ మరింత జాగ్రత్తగా మరొక బొమ్మను తయారు చేశాడు. ఎక్కువసేపు కాలినా నల్లగా మారకూడదన్న ఉద్దేశంతో బొమ్మకు నూనె పూసి పొయ్యిమీద పెట్టాడు. అయినా ఈ ప్రయత్నం కూడా విజయవంతంకాలేదు. బొమ్మ నల్లగానూ లేదు, తెల్లగానూ లేదు. పసుపు మిశ్రమంగా తయారయింది. "సరే, వీళ్ళు పసుపు మిశ్రమ ప్రజలు!" అనుకుంటూ దానిని భూమి మీదికి వదిలిపెట్టాడు.

నాలగవరోజు తెల్లవారగానే మానీటూ పట్టుదలగా కూర్చుని నాలగవ బొమ్మను చక్కగా తయారు చేశాడు. దానిని ఇప్పుడు ఎలా పక్వంగా కాల్చాలో ఆయనకు బాగా తెలిసిపోయింది. బొమ్మకు తగినంత నూనె రాసి పొయ్యిమీద పెట్టాడు. ఆ తరవాత పొయ్యిలో సరిగ్గా కావలసినన్ని కట్టెలే పెట్టి నిప్పు రగిలించాడు. బొమ్మ ఎలా కాలుతున్నదో జాగ్రత్తగా చూశాడు. ఆ విధంగా పరిపూర్ణమైన మనిషిని సలక్షణ రూపంతో తయారు చేశాడు. ఆ మనిషి అద్భుతమైన ఊదా-ఎరుపు మిశ్రమంలో ఉన్నాడు.

"వీరే ఎర్రజాతి ప్రజలు! నేను తయారు చేసిన సర్వోత్తమమైన మనిషిబొమ్మ ఇదే!" అంటూ దానిని కూడా భూమి మీదికి వదిలాడు. వారే ఆ తరవాత రెడ్ ఇండియన్లుగా పిలవబడ్డారు.

ఈ విధంగానే వివిధ జాతుల సృష్టి భూమి మీద జరిగిందని రెడ్ ఇండియన్ల పూర్వగాథ చెబుతుంది. ఈ సృష్టి చేసిన మానీటూ రెడ్ ఇండియన్ల ఆరాధ్యదేవుడు.





దేవనాథుడి నియామకం

ప్రమోద దేశానికి రాజైన చంద్రచూడుడు, ప్రిజలన్ర కన్నబిడ్డల్లా చూ స్రి కునేవాథ్రు . ఉత్త ముడైన ఆ ప్రభువు పాలనలో రాజ్యం సుభి ´ంగా మూడడానికి సివు ర్థ ల్తైన వు ంత్రు లే కాక, నవ్మకస్థుడైన కోశాధికారి కూడా కారణం. ఇటీవలే ఆ కోశాధికారిహఠాన్మరణం చెందడంతో, రాజుకు ఆ పిదవికి అర్హుడిన్నెన్న కోవడం పేద్ద సివు స్యగా వూ రింది.

చనిపొల్ళు న కోశాధికారికి, విభీషిఱు డనే కొథ్ర కున్నాథ్ర . నవ్మ్రకంలో, సివ్ర ర్థతలో అతథ్ర తండ్రిని వు ంచిన తనయ్ఱు డని, చంద్రచూ థ్ర డికి తెలు స్రి . కానీ అతన్నినియ్ర వు ంచడంలో కొన్ని అడ్డంకులు ఎధు రయ్యా ్యలు .


రాజ్యానికి కోశాధికారి పిదవి ఎంతో ప్రితి ష్ఠాత్మకం. ఆ పిదవి సింపొల్ళు ంచాలని చాలా వు ంది ఆశిపిథ్ర త్రూ ంటార్ర . అలాంటివారిలో రాఱిగారి బంధువు, రాజు చెల్లెలి బంధువు ఉండడం, రాజుకు ఇబ్బందిగా పిరిణవి ం చింది. సివు స్య పిరిష్కారం కోసం రాజు, వ ద్ధ వు ంత్రి బు ద్ధివర్మన్ర సిలహా అడిగాథ్ర . బు ద్ధి పర్మ కాఱపాలోచించి, ''ప్రిభూ ! రాజుకు ప్రిజా ేవు వే వు ఖ్యం. కాబట్టి తవు ర్ర ఎవ రికీ ఇబ్బంది కలగని విధంగా ప్రివర్తించాలి. ఈ విషయమై తమరు, రాఱిగారి తమ్ముడు రంగసేనుణ్ణీ, తమ చెల్లెలిభర్త రాజగుప్తుణ్ణీ పిలిచి వు ఖావు ఖీగా చర్చించడం వ ంచిది,'' అన్నాథ్ర .

ఆ ప్రికారం రాజు, రంగసున్ర ణ్ణీ, రాజ గ్ర ప్తుణ్ణీ పిలిచి, ''వీ రిద్దర్రూ నాకు కావలసీన వాళ్ర ్ళ. కోశాధికారి పిదవిని కోర్ర త్ర న్న ఇద్దర్రూ వీ కు కావలసీనవాళ్ర ్ళ. వీ ఇద్దర్రూ వ్రూ ట్లాథ్ర కుని, ఒక అంగీకారానికిరండి. వీ ఏకాభి ప్రాయ్రూ న్ని నేన్ర వు న్నిస్తాన్ర ,'' అన్నాథ్ర .

రంగసేనుడు, రాజగుప్తుడు ఈ విషయమై చర్చించార్ర . ఎవరికివార్ర తనవాడికే పిదవి నివ్వాలని పిట్ను బథ్ర త్రూ ండడంవల్ల, వాళ్ళ వు ధ్య ఏకాభిప్రాయ్ర ం కుదరలేధ్ర . చివరకు వార్ర నిర్ణయ్రూ న్ని రాజుకే విడిచిపేట్టార్ర .

అప్పిథ్ర చంద్రచూ థ్ర థ్ర , ''వీ ఇద్దర్రూ ఎవరికివార్ర , వీ వీ వ్యక్తి కోసం పిట్టిన

శ్రీరామకమల్



పిట్టు విడవలేకపొతు న్నారు . అందు కని వీ కొక ఉపాయం చెబుతాను. కోశాధికారి ఎన్ని కకు వు గ్గరు రాజప్రతినిధు లు న్న సిలహా సింపూ న్ని నియు వు స్తాను . అందు లో వీ రిద్దరూ కాక, దేవనాథు డనే రాజోద్యోగి కూడా మూటాడు . వీ రు నగర న్యాయూ ధికారిని కలు సి కుని నియు వూ వళి తెలు సి కోండి. ఆ నియు వూ లు పాటిస్తూ కోశాధికారిని ఎన్నిక చేయు ండి,'' అన్నాడు .

రాజు వూ టల్లోని అంతరార్థం రంగునా డికీ, రాజగు ప్తుడికీ అర్థవు య్యింది. తవు ఇద్దరిలో ఎవరు దేవనాథుణ్ణి తమవైపు తిప్పుకుంటే, వారి వు నిషీకి కోశాధికారి పిదవి దక్కుతు ంది. ఈ ఏర్పాటు ఇద్దరికీ ఎంతగానో నచ్చింది.

వు ర్నాడే రంగునా థూ ,రాజగు ప్తుడూ , దేవనాథు థూ న్యాయూ ధికారిని కలు సి కు న్నారు . న్యాయూ ధికారి, వారికి నియు వూ వళిని వివరిస్తూ, ''వీ రు సిలహా సింఘంలో రాజ ప్రతినిధిగా మూడాలంటే, వీ దగ్గర బంధు మూ లెవరూ కోశాధికారిపిదవి కోసం పాటీ పిడ కూడదు,'' అని చెప్పాడు.

ఇది వినగానే రంగునా థు , రాజగు ప్తుడు ఇబ్బందిపిడ్డారు . సిలహాసింఘంలో రాజప్రతి నిధిగామూడడంకంటే, తవు వారిని కోశాధి కారిగా చేయు డవే వారికి వు ఖ్యం.చివరకు దేవనాథు డి నిర్ణయు వే అవు లమవు ందని వారికి తెలు సి . అందు వల్ల, తావు సిలహా సింఘం నుంచి తప్పికుని, దేవనాథు ణ్ణివు ంచి వూ ట లతో జయి ంచాలని ఇద్దరూ లోలోపిల నిర్ణ యి ంచు కున్నారు . ఆవిధంగా, కోశాధికారిని ఎన్నిక చేసు బాధ్యత దేవనాథు డొక్కడి వీ దే పిడింది.

ఆనాటి సాయు ంత్రం రంగునా థు , దేవ నాథు ణ్ణి రహస్యంగా కలు సి కుని, ''నాకు నీవచేయు బోయే నిర్ణయు ం వీ ద గౌరవ వు ంది; అయి నా చెబు తు న్నాను ! రాజును నా వూ టంటే గు రి. ఆయు నకు చెప్పి నీకు ఘన సిన్మానం చేయి ంచగలను . లేదా నిన్ను కారా గారం పాలు చేయి ంచగలను . నావు నిషీ కోశాధి కారిగా నియు వు ంచబడితే, ఇక వీ దట నీ జీవితమీబాటలో పిరివు ళించేమెత్తటిపువ్వులు వూ త్రవే మూటాయి . వేరొకర్ని కోశాధికారిగా ఎన్నికచేశావంటే వూ త్రం, నీ జీవితమీబాటలో వు ళ్ళ వూ త్రవే మూటాయి . నేను రాజ బంధు వు , నువ్వు రాజాశ్రితు డివి వూ త్రవే . ఆ సింగతి గు ర్తుంచు కో,'' అంటూ వినిపిం లోనే హెచ్చరికను వినిపించాడు .

దేవనాథు థ్రు వినయ్రు ంగా సిరేనని తల ఊపీ అతణ్ణి పిరాఋశాథ్రు .

ఆ తర్వాత రాజగ్రు ష్టిత్రు కూడా దేవనాథు ణ్ణి కల్రు స్రి కుని, తవ్రు వ్రు నిషీని కోశాధికారిగా నియ్రు వ్రి ంచవ్రు ని, రంగుస్రు డి పిద్ధతిలో విన్నపింలో హెచ్చరికన్రు వినిపీంచాథ్రు . దేవ నాథు థ్రు కలవరపిడి, ''ఆర్యా! వీ కంటే వ్రు ంథ్రు రంగుస్రు లవార్రు నన్ని కల్రు స్రి కుని, తన వ్రు నిషీని కోశాధికారిగా ఎన్ని కోవ్రు న్నార్రు . ఉన్నది ఒక్కటే పిదవి! బలంలో, పిల్రు కుబడిలో ఆయ్రు న వీ కేవిధంగానూ తీసీపోర్రు . ఇప్పిథ్రు నేనేం చేయ్యాలో వీ రే చెప్పండి,'' అన్నాడు.

తనకూ, రంగుస్రు డికీ ఈ విధంగా పోటీ వస్తుందని రాజగ్రు ష్టిత్రు ఊహించలేథ్రు . తన్రు కొలువులో అద్భుతమైన ప్రతిభను కనపరి చాడని మెచ్చి, రాజు తన చెల్లెలి నిచ్చి వివాహం చేశాథ్రు . ఇక, రుగుస్రు థ్రు , రాణికి స్వియ్రా నా తవ్రు మ్రు థ్రు . తానిప్పిథ్రు రంగుస్రు డితో పోటీ పిడితే ఓటవ్రి తప్పిథ్రు . అంథ్రు కని అతథ్రు బాగా ఆలోచించి, ''రంగుస్రు డి వ్రు నిషీ కంటే, నా వ్రు నిషీ సివ్రు ర్థ థ్రు . నా వ్రు నిషీకి కనక కోశాధికారి పిదవి దక్కక పోతే, అంతకంటే సివ్రు ర్థ డినే ఎన్నిక చేయ్యాలి తప్పి, రంగ స్రు డి వ్రు నిషీకి వ్రా త్రం అవకాశవ్రి వ్వరాథ్రు . అలా ఇచ్చావో, ఫిలితం అన్రు భవిస్తావ్రు'' అని దేవనాథు ణ్ణి హెచ్చరించి వెళ్ళిపోయ్యా థ్రు .

జరిగినదంతా దేవనాథు థ్రు , రాజుకు చెప్పాథ్రు . రాజు అతణ్ణి భయ్రు పిడవలసీందేవ్రీ లేదని చెప్పి పంపేసి, రంగుస్రు ణ్ణీ, రాజగ్రు ష్టిణ్ణీ పీలిపీంచి, ''దేవనాథు థ్రు అందరి వివ రాల్రా స్రు కరించాథ్రు . అతడికి నారాయ్రు ణ్రు డనే



వాడొక్కడే కోశాధికారి పదవికి అర్హుడనిపించిందట! ఈ పరిస్థితుల్లో నేనేం చేయాలో చెప్పండి?'' అన్నాడు.

దేవనాథుడు తన హెచ్చరికలకు భయపడినట్టు రంగసేనుడూ, రాజగుప్తుడూ భావించి ఎంతో సంతోషించారు. వాళ్ళు, రాజుతో తాము దేవనాథుడి అభిప్రాయానికి విలువనిస్తామని చెప్పారు. అప్పుడు చంద్రవర్మ బాధ నటిస్తూ, ''నేను నారాయణుడి గురించిన వివరాలు తెలుసుకున్నాను. అతడి కంటే, మీ మనుషులే మెరుగేమో! వారిలో ఒకరిని కోశాధికారి పదవికి ఎన్నిక చేద్దాం,'' అన్నాడు.

ఆ వెంటనే రంగసేనుడూ, రాజగుప్తుడూ ఏకకంఠంతో, ''ప్రభూ! దేవనాథుడి అభిప్రాయానికి అడ్డు తగలరాదనేదే, మా ఇద్దరి ఏకాభిప్రాయం,'' అన్నారు.

అప్పుడు రాజు నెమ్మదిగా, ''మీరిద్దరూ నాకు ఆప్తులు, మీ సంతోషమే నాకు సంతోషం. దేవనాథుడు చేసిన ఎన్నిక నాకు తృప్తిగా లేదు. మీ మనుషులు కాని పక్షంలో కోశాధికారి పదవి విభీషణుడికి దక్కడం మంచిదని, నా అభిప్రాయం. ఎందుకంటే, అతడి తండ్రి మన పట్ల ఎంతో విశ్వాసంగా, సమర్థంగా కోశాధికారి పదవి నిర్వహించాడు. ఆ కారణంగా, విభీషణుడు మంచి మనిషి. తండ్రిలాగా సమర్థుడూ, విశ్వాసపాత్రుడూ అని, నేను నమ్మకంగా తెలుసుకున్నాను. మీరు మంచి మనిషికి అవకాశమిప్పించండి!'' అన్నాడు.

రాజుకు తమ ఇద్దరి పట్లా ఎంతో గౌరవమర్యాదలున్నాయనీ, కోశాధికారి ఎన్నికలో తమ అంగీకారం ఆశిస్తున్నాడనీ భావించి, రంగసేనుడూ, రాజగుప్తుడూ, విభీషణుడి ఎన్నికకు సంతోషంగా తమ ఆమోదం తెలిపారు. ఆ విధంగా విభీషణుడు కోశాధికారి పదవిలో నియమితుడయ్యాడు.

ఆ తర్వాత, రాజు చంద్రవర్మ, వృద్ధమంత్రిని కలుసుకుని, ''చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటారు. కోశాధికారి పదవి ఎన్నికకు కూడా రాజనీతిని ప్రదర్శించాలని, మీ సలహావల్ల నాకు తెలిసింది!'' అన్నాడు.

దీనికి వృద్ధమంత్రి చిరునవ్వు నవ్వి, ''ప్రభూ! ఏ రాజనీతి అయినా, ప్రజాక్షేమం కోరే రాజుకు శోభనిస్తుంది; స్వార్థపరుడైన రాజుకు ముప్పుతెస్తుంది. మీ రాజనీతి ప్రశంసనీయం!'' అన్నాడు.





యశస్కరుడి న్యాయనిర్ణయం

ఒకరోజు యశస్కరుడు అనేరాజు సభ పూర్తి చేసి, భోజనానికి లేవబోతూ ఉండగా ఒక బ్రాహ్మణుడు వచ్చి రాజదర్శనం కోరాడు.

"మహారాజుగారు ఈ రోజుకు పని ముగించారు. ఇవాళ దర్శనం సాధ్యపడదు. రేపు వచ్చి ఏమైనా ఉంటే విన్నవించుకో," అన్నాడు ద్వారపాలకుడు.

ఈ మాట విని రాజు, వంటవాణ్ణి కొంచెం ఆగమని, ద్వారపాలకుడితో చెప్పి, బ్రాహ్మణ్ణి లోపలికి పిలిపించి, వచ్చిన కారణమడిగాడు.

బ్రాహ్మణుడు దుఃఖం పొంగుకొస్తూ ఇలా చెప్పాడు:

"మహారాజా, నానా దేశాలు తిరిగి అతి కష్టం మీద నూరు బంగారు మాడలు సంపాదించుకున్నాను. నా దేశంలో అరాజక పరిస్థితి తొలగిపోయిందని విని ఆశతో తిరిగి వచ్చాను. తమ దయవల్ల దారిలో నాకు ఎలాటి దొంగల భయమూ కలగలేదు. నిన్న సాయంకాలం లవనోత్స చేరుకుని, ప్రయాణబడలికవల్ల అక్కడే రాత్రి విశ్రాంతి తీసుకుని, రహదారి పక్కనే ఉన్న ఒక తోటలో చెట్టు కింద పడుకుని నిద్రపోయాను. తెల్లవారి లేచేటప్పుడు ప్రమాదవశాత్తూ నా డబ్బు సంచీ ఒక బావిలో పడిపోయింది. ఆ బావిపైన లతలు పెనవేసుకుని ఉంటడం చేత అక్కడ బావి ఉన్నట్టే నాకు తెలియరాలేదు. నాకున్నదంతా పోగొట్టుకుని, బావిలోకి దిగటం చాతకాక అలమటిస్తూండగా ఒకడు వచ్చి, 'నీ డబ్బు సంచీ నీకు తీసి ఇస్తాను. నాకేమిస్తావు?' అని అడిగాడు. 'దుస్థితిలో ఉన్న నేను ఆ డబ్బంతా నాదే నని ఎలా చెప్పగలను? అందులో నీకు ఇష్టమైనంత నాకియ్యి,' అన్నాను. వాడు బావిలోకి దిగి నా సంచీ తీసి, అందులోనుంచి నాకు రెండు మాడలు మాత్రమే ఇచ్చి మిగిలినవి తాను ఉంచుకున్నాడు. నేను అభ్యంతరం చెబితే, అక్కడ చేరినవాళ్ళు నన్ను గట్టిగా మందలించి, 'యశస్కరుడి రాజ్యంలో ఒప్పందం అక్షరాలా అమలు జరగవలసిందే,' అన్నారు. మర్యాదగా మాట్లాడినందుకు నాకు ఘోర

మైన అన్యాయం జరిగింది. మీ పాలనలో న్యాయం ఇలాగే ఉండే పక్షంలో మీ ఇంటి ముందు ప్రాయోపవేశం తప్ప నాకు గత్యం తరం లేదు."

ఆ మాటలను ప్రశాంతంగా విన్న రాజు "ఆ మనిషి ఏమిటి? ఏం చేస్తుంటాడు?" అని రాజు అడిగాడు.

"నాకు అతని ముఖం తప్పితే, ఊరూ ఏమీ తెలీదు," అన్నాడు బ్రాహ్మణుడు దీనంగా.

"సరే, నీ సంగతి నేను చూస్తాను. విచారపడకు. ఈ పూటకు నాతో బాటు భోజనం చేసి, ఇక్కడే విశ్రాంతి తీసుకో," అన్నాడు రాజు.

బ్రాహ్మణుడు అందుకు సంతోషంగా ఒప్పుకున్నాడు. రాజుగారితో పాటు తృప్తిగా భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నాడు. అయితే, ఆ రాత్రంతా తాను పోగొట్టుకున్న డబ్బు, తిరిగి వస్తుందో, రాదో అన్నవిచారంతో నిద్ర లేకుండా గడిపాడు.

మర్నాడు రాజుగారు కబురు చెయ్యగా లపనోత్సలో ఉన్నవారంతా వచ్చారు. బ్రాహ్మణుడు తన మనిషిని గుర్తించాడు. రాజు విచారించగా అతడూ బ్రాహ్మణుడు చెప్పినదే చెప్పాడు.

ఫిర్యాదీ, ముద్దాయి కూడా ఒకే మాట చెప్పిన మీదట రాజుగారు పరిష్కారం ఎలా చెయ్యగలరో సభికులకు ఏమీ అర్థం కాలేదు. కాని రాజుగారు తీర్పు చెబుతూ, "బ్రాహ్మణుడికి తొంభైతొమ్మిది మాడలిచ్చి ముద్దాయి రెండు మాడలు మాత్రమే తీసుకోవాలి," అన్నాడు.

కొందరు సభికులు దీనికి అభ్యంతరం చెప్పారు. రాజు వారితో ఇలా అన్నాడు: "ఒక్కొక్కసారి న్యాయమూ, అన్యాయమూ ఒకే లాగుంటాయి. కుశాగ్రబుద్ధితో వాటిని వేరు చేసి చూడాలి. ఈ బ్రాహ్మణుడు, 'నువ్విచ్చినంత పుచ్చుకుంటాను' అనలేదు; 'నీ కిష్టమైనంత ఇయ్య,' అన్నాడు. దురాశాపరుడు తన కిష్టమైనంత తానుంచుకుని, తన కిష్టం లేని రెండు మాడలూ ఇచ్చి, అనుకున్న నియమాన్ని ఉల్లంఘించాడు," అన్నాడు.

యశస్కరుడు ఇలా ఎన్నో సందర్భాలలో ఎంతో నేర్పుగా న్యాయాన్యాయ విచక్షణ చేసి, భూమిమీద మళ్ళీ కృతయుగాన్ని ప్రారంభించాడని కీర్తి తెచ్చుకున్నాడు.



14

ఆర్య


అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

అరణ్యం మధ్య జయానందముని ఆశ్రమంలో పెరుగుతూన్న కుమారుణ్ణి చూసి రాజు శాంతిదేవుడు ఊరట చెందాడు. వసంతుడనే యువకుడి నాయకత్వంలో శాంతిపుర యువకులు, వీరసింహుడి సేనల అరాచక చర్యలను అడ్డుకోసాగారు. ప్రాణాపదలో వున్న వసంతుణ్ణి రాజు ముసుగు వీరుడిలా వెళ్ళి కాపాడాడు. వసంతుడు రాజును గురించి తెలుసుకున్నాడు.

చిత్రాలు:
గాంధి అయ్య


ఒక పౌర్ణమినాటి రాత్రి, వసంతుడు కొందరు గ్రామస్థులను లోయలోకి నడిపించాడు.





ఒక పెద్ద బండ వెనక నుంచి తనసెవరో మెల్లగా పిలవడం గ్రహించి, వసంతుడు అటువైపుకు వెళ్ళాడు.








మిత్రులారా, అమరసింహుడు మన స్థావరాన్ని కనిపెట్టేశాడు. తక్షణమే ఇక్కడినుంచి వెళ్ళిపోవాలి!


గ్రామస్థులు లోయ పడమటి మార్గం గుండా వెలుపలికి వెళ్ళిపోయారు.


వసంతా, నువ్వు ఇక్కడే ఉన్నావెందుకు?
మిమ్మల్ని ఒంటరిగా విడిచి ఎలా వెళ్ళను ప్రభూ!



రాజు శాంతదేవుడు కత్తి దూసి సిద్ధంగా నిలబడ్డాడు.
మహాప్రభూ వాళ్ళు వచ్చేశారు!
వాళ్ళను హడల గొడదాం!


ఇద్దరు సైనికులు ఒక బండ మీదికి ఎక్కి మార్గంలోకి అడుగు పెట్టారు. అమరసింహుడు వాళ్ళ వెనక ఉన్నాడు.
పదండి ముందుకు!


శాంతిదేవుడు అడుగు ముందుకువేసి ఒక సైనికుణ్ణి కాలితో గట్టిగా తన్నాడు. సైనికుడు వెనక్కి వెల్లకిలా పడ్డాడు. వాడు పైనబడడంతో, వాడి వెనక సైనికులు కూడా కిందపడ్డారు.
వెనక్కి వెళ్ళు! లేకుంటే ....
ఆ అయ్యో!


అమరసింహుడు ఇప్పుడు రాజు ఎదుటికి వచ్చాడు. అయితే రాజును గుర్తించలేకపోయాడు.
వసంతా! ఆఖరికి నా చేత చిక్కావు!
ఒక్క అడుగు ముందుకు వేశావో, తల తెగిపడుతుంది జాగ్రత్త!
ఆ ....



శాంతిదేవుడి ఒక్క కత్తి వేటుకు అమరసింహుడు నేలకు ఒరిగి చచ్చాడు.
ఆ .... అయ్యో ....


అమరసింహుడి వెనకవున్న సైనికుడు కూడా రాజును వసంతుడనే పొరబడ్డాడు.
వసంతా! ఇదే నీ చివరి రాత్రి!
సైనికుడు చేతిలోని బల్లేన్ని హఠాత్తుగా రాజు మీదికి విసిరాడు.
అది రాజు కడుపులోకి దిగింది.
రాజు బాధతో దాన్ని పట్టుకున్నాడు.


సైనికుడు రాజు మీదికి బల్లెం విసరడం చూడగానే వసంతుడు,


వాడిమీదికి కత్తి విసిరాడు.


ఆ కత్తి దెబ్బకు సైనికుడు కిందపడి చచ్చాడు.


మన సేనాధిపతి! మరణించాడు!


ఆ ఇద్దరి శవాలను చూడగానే, హడలిపోయిన మిగిలిన సైనికులు అక్కడినుంచి పారిపోసాగారు.
వెళ్ళి, రాజు వీరసింహుడికి సంగతి చెబుదాం!


వసంతుడు ఒక్కగెంతున వెళ్ళి కిందపడనున్న రాజును పట్టుకున్నాడు.
మహాప్రభూ, తమరిని సురక్షిత ప్రాంతానికి తీసుకువెళతాను.
వసంతా! దాహం! నీళ్ళు కావాలి!
(ఇంకావుంది)

జంతువులు మన స్నేహితులు!

వీణ అమ్మానాన్నలతో కలిసి మ్యూజియంకు వెళ్ళింది. అక్కడ అందంగా మలచబడిన తల్లీపాపల విగ్రహాన్ని చూడగానే, ''నాన్నా, ఆ విగ్రహం చూడు. ఎంత అద్భుతంగా ఉందో,'' అన్నది ఉత్సాహంగా.

''అందంగానే ఉంది తల్లీ. అయినా ఆ అందం వెనక దాగి ఉన్న క్రౌర్యం నీకు తెలుసా?'' అని అడిగాడు ఆమె తండ్రి.

''మీరు ఏమంటున్నారు, నాన్నా?'' అని అడిగింది వీణ ప్రశ్న అంతుబట్టక.

''ఈ విగ్రహం దంతంతో అంటే ఏనుగు దంతాలతో తయారు చేయబడింది. అందమైన దంతాల కోసం ఏటా వందలాది ఏనుగులు చంపబడుతున్నాయి. మనిషి దురాశ కారణంగా ఏనుగుల సంఖ్య రోజు రోజుకూ తగ్గిపోతున్నది!''

''పాపం, ఈ ఏనుగులను కాపాడడానికి ఏమీ చేయలేమా నాన్నా?'' అని అడిగింది వీణ.

''ప్రభుత్వం దంతాలతో తయారు చేసిన వస్తువుల అమ్మకాన్ని నిషేధించింది. అయితే, దొంగ చాటుగా వ్యాపారం సాగుతూనే ఉంది,'' అని కొంతసేపు మౌనం వహించిన వీణ తండ్రి మళ్ళీ, ''జంతువుల పట్ల మనిషి చూపుతున్న క్రౌర్యానికి ఒక్క ఏనుగులు మాత్రమే బలికావడం లేదు. కుందేళ్ళ మెత్తని చర్మాలతో, కోట్‌లైనింగ్స్, బొమ్మలు, హ్యాండ్‌బ్యాగులు మొదలైనవాటిని తయారు చేస్తారు. అందుకోసం కుందేళ్ళను పెంచి దారుణంగా చంపుతున్నారు. అలాగే పాము చర్మంతో రకరకాల హ్యాండ్ బ్యాగులు, అలంకార వస్తువులు తయారు చేస్తారు. పాముల్ని పట్టి, మేకులతో చెట్లకు దిగగొట్టి, ప్రాణాలతో ఉండగానే చర్మం వలిచి చిత్రహింసలకు లోను చేసి చంపుతారు'' అన్నాడు.

''ఈ క్రౌర్యాన్ని ఆపడానికి మార్గమే లేదా?'' అని అడిగింది వీణ బాధగా.

''లేకేం, ఉంది. అందులో ముఖ్యమైనది మనం జంతు చర్మాలతో, దంతాలతో తయారు చేసే వస్తువులను కొనకుండా ఉండడం. జంతువులకు హాని కలిగించని వస్తువులనే కొనుక్కోవడం మంచిది,'' అన్నాడు ఆమె తండ్రి.

''ఇక మీదట నేను అలాగే చేస్తాను. ఈ విషయాలన్నీ చెప్పినందుకు చాలా సంతోషం నాన్నా,'' అన్నది వీణ.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

బాల్ పాయింట్ పెన్



ఇవ్వాళ్టి రోజుల్లో బాల్ పాయింట్ పెన్ ఉపయో గించని వారంటూ లేరు. చౌకగా లభించడం, రాయు డంలో సౌలభ్యం, సీరా వేయు వలసీన తతంగం లేకపోవడం లాంటి కారణాలవల్ల వీటి ఉపయో గం రోజురోజుకూ ఎక్కువై, ఫౌంటన పేన్నులు వు రు గు న పిడిపోతు న్నాయి.

బాల్ పాయిం ట్ పేన పినిచేసు తీరు ను వీు రె ప్పుడైనా పరిశీలించి చూశారా? రీఫిల్ కొసలో లోహంతో తయూ రు చేయు బడిన చిన్న బాల అవు ర్చ బడి ఉంటు ంది. వు నం రాసేప్పుడు ఈ బాల స్వే స్ఛతంగా తిర్ర గు తూ మూటు ంది. బాలకు వెనక వైపు ను ంచి దాని వీు దికి ఇంకు నిరంతరాయు ంగా సిరఫిరా అవుతూ వుంటు ంది.

అందులో కలిపే నూనెపదార్థం వల్ల ఇంకు వెన్నలా బాల వీు దికి జారు తూ మూటు ంది. ఈ నూనె పదార్థమే ఇంకును గడ్డకట్టకుండా, తడి ఆరకుండా చేస్తు ంది. బాల పాయిం ట పేన పిని చేసు సూ త్రాన్ని 1880 సిం.ల లోనే కను కొన్న ప్పటికీ, హంగేరియూకు చెందిన లాజ్లో, జార్జ్ బైరో అనే ఇద్దరు పిరిశోధకులు 1930లలోనే దీనిని నిత్యజీవితంలో ఉపయోగించేలా రూపొందించి, ప్రాచు ర్యం కలిగించారు.


మన పరిసరాలు :

చీమ రైతులు

మను షు లకు వూ త్రవే వ్యవసాయు ం చేయు గల తెలివితేటలు, శక్తి సావు ర్థ్యాలు ఉన్నాయు ని వీు రు అను కుంటు న్నారా? నిజానికి కొన్ని రకాల చీవు లకు వు నిషికన్నా వు ుందే పింట లు పిండించే విద్య తెలు సు నని కొందరు పిరిశోధకులు అభిప్రాయు పిడు తు న్నారు. ల క్షలాది సింవత్సరాలకు పూ ర్వం, అటీన్స రకం చీవు లు తవు పుట్టలలో శిలీంధ్రాలను పేంచేవట!

ఆహార పిదార్థాల వీు ద శిలీంధ్రాలు పేరగడం బహుశా మొట్టమొదట చీమ గవు నించిమూటు ంద. వు గ్గిన ఆకులను తెచ్చి వాటికి ఆహారంగా అందించి, అవి పేరిగాక తినడం ప్రారంభించి మూటు ంది.

శిలీంధ్రాలు పేంచే చీవు లు పుట్టలలో చిన్న చిన్న గదు లను గూ ళ్ళను ఏర్పాటు చేసు కుంటాయి. వందలాది చీవు లు కలిసీ ఎండిన ఆకులు, బెరడు లు, పు ంపిలు వు ుదల్కైన కాయు గూ రల వు ుక్కలను తెచ్చి శిలీంధ్రాలకు ఆహారంగా అందిస్తాయి. వు రికొన్ని చీమలు మొక్కల నుంచి ఆకులను కొరికి తెచ్చి మరీ శిలీంధ్రాలకు అందిస్తాయి. వు ుందు జాగ్రత్తకూ, క్రవు శిక్షణకూ పేరు గాంచిన చీవు లు శిలీంధ్రాలను పేంచడంలోనూ వు ుందు ం డడం ఆసక్తికరమైన విషయు ం!



విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

ఉదయం ఆహారం

ఉదయు ం ఆలస్యంగా ని ద్రలేవడం. హిడామా డిగా బడికి బయు లు దేరడం. ఆ హి డామిడిలో అసలు భోజనం చేయు కుండా వెళ్ళిపోవడం కొందరు పిల్లలకు అలవాటు గా మాటు ంది. అయు తే ఇది ఏమా త్రం వు ంచిది కాదు .

రాత్రు ల్లో ఎనిమి ది తొమ్మిది గంటల వు ధ్య భోజనం చేసి పిడు కుంటాం. తెల్లవారి అల్పా



హారం తీసు కోవడానికి వు ధ్య చాలా విరావు ం మాటు ంది. ఉదయు ం పిను లు చేసు కోవడానికి శరీరానికి బ లం కావాలి. అందు కు వు ంచి ఆహారం తీసు కోవాలి.

ఉదయు ం ఆహారం తీసు కోకపోవడం వల్ల, మొదట మన మెదడుకు కావలసిన గ్లూ కోజ కొరవడుతుంది. రక్తంలో చక్కెరస్థాయి క్రవు ంగా తగ్గిపోతు ంది. దాంతో వు న శారీరక బలం కూడా తగ్గిపోతు ంది.

ఈ కారణం వల్లే బద్ధకం పెరిగి పాఠాల పట్ల శ్రద్ధాసక్తులు , ఏకాగ్రత సన్నగిల్ను తాయి . అందు వల్ల ఉదయు ం భోజనం చేసిగాని బడికి వెళ్ళ కూడదన్న నియు మా న్ని తప్పకుండాపాటించాలి.

లోకజ్ఞానం :


దేవతల పేర్లు - ఒక క్విజ్

1. సంపదలకు అధిపతి అయు న దేవుడు ఎవరు ?
ఎ) ఇంద్రు డు బి) అగ్ని
సి) కుబేరు డు





2. వు హావిష్ణువు అవతారంలో పొట్టివాడు గా కనిపిస్తాడు ?
ఎ)కూర్మ బి) వావు న
సి) వరాహ




3. వు రణానికి సంబంధించిన దేవుడు ఎవరు ?
ఎ) శివుడు బి) ఇంద్రు డు
సి) యు ము డు





4. విఘ్నేశ్వరు డి వాహనం ఏది?
ఎ)ఎలు క బి) ఏను గు
సి)ఎలు గు బంటి



5. జ్ఞానప్రదాయి ని అయు న దేవత ఎవరు ?
ఎ) లక్ష్మి బి) సరస్వతి
సి) పార్వతి



(సవూ ధానాలు 78వ పజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని,
చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా?
రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



TATA NARAYANAMURTHY



TATA NARAYANAMURTHY

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు అక్టోబర్ 2004 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫొటో : సమైక్యం మాలక్ష్యం!
రెండవ ఫొటో : స్వర్ణభారతం ఇక తథ్యం!!

అభినందనలు

జూన్ నెల పోటీ ఫలితాలు

గాడేపిల్లి మల్లికార్జునుడు, తెలుగు పండిట్
జి.పి.ఉ. (బాలుర) పాఠశాల
మాచర్ల (పోస్టు) - 522 420.
గుంటూరు జిల్లా ఆం.ప్ర.

సమాధానాలు

1. సీ) కుబేరుడు
2. బి) వామన
3. సీ) యముడు
4. ఎ) ఎలుక
5. బి) సరస్వతి

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : B. Viswanatha Reddi (Viswam)



చందమామ

నవంబర్ 2004 సంచిక

పిల్లల ప్రత్యేక సంచిక

కథలూ, చిత్రాలూ/వర్ణచిత్రాలూ పంపండి! (6–15 ఏళ్ళ వయసు) బాలరచయితలకూ – చిత్రకారులకూ ఆహ్వానం!

కథలు

• ఒక్కొక్కరు 3 ఎంట్రీలవరకు పంపవచ్చు • ఎంట్రీలు చందమామ వెలువడుతున్న ఏ భాషలోనైనా ఉండవచ్చు • 500 పదాలకు మించకూడదు • చక్కని పేరు పెట్టండి • ఎంపికైన కథలను అన్ని భాషలలోనూ ప్రచురిస్తాం.

చిత్రాలు

• ఒక్కొక్కరు 3 ఎంట్రీల వరకు పంపవచ్చు • మినిమం సైజు 15x10 అంగుళాలు • మన పురాణాలలోని ఏదో ఒక ఘట్టాన్ని, దృశ్యాన్ని చిత్రంగా/వర్ణచిత్రంగా వేసి, క్లుప్తమైన వివరణతో పంపాలి • ఎంట్రీల ఆధారంగా ఎంపికైన చిత్రకారులు, కథలకు బొమ్మలు వేయడానికి చెన్నయ్ రావడానికి సిద్ధంగా ఉండాలి • ప్రయాణం ఖర్చులు ఇస్తాం.

ఇతర నిబంధనలు

• మీ పాస్‌పోర్ట్ సైజు ఫోటో (కలర్) ఒకటి జతచేయాలి • మీ పేరు, వయసు, (పుట్టిన తేదీ) చదివే తరగతి, పాఠశాల, పిన్ కోడ్‌తో సహా మీ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్, ఎంట్రీల వివరాలు విడిగా ఒక పేపర్ మీద రాసి జతపరచాలి • ఎంట్రీలు మీరే స్వయంగా, మరెవ్వరి సాయం లేకుండా రాసినవి/వేసినవి అని తల్లిదండ్రులు ధ్రువపరుస్తూ సంతకం చేయాలి • కవరు మీద: పిల్లల ప్రత్యేక సంచిక అని రాయాలి.



ఎంట్రీలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ సెప్టెంబర్ 15, 2004

చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫేన్స్ ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ – 600 097.

Tasty, Tasty Chocolate...



Richy, Rich Cream...

Share a Sweet Moment



The Complete Chocolate Eclairs

